ఈనాడు
నాగర్‌కర్నూల్

గురువారం 17 ఆగస్టు 2017 | 16 పేజీలు

రవాణాశాఖ

ఆదాయంలో వెనుకంజ

రాష్ట్రంలో జోగులాంబ గద్వాల జిల్లాకు మొదటిస్థానం

రెండో స్థానంలో మహబూబ్‌నగర్ వెనుకపడ్డ నాగర్‌కర్నూల్, వనపర్తి



నాగర్‌కర్నూల్ : రవాణా శాఖ కార్యాలయం

న్యూస్‌టుడే, పాలమూరు

ఉమ్మడి జిల్లాలో రవాణాశాఖ ఆదాయం అదిరింది. రాష్ట్రంలోనే జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవడం విశేషం. అదే సమయంలో నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు మాత్రం వెనుకబడి చివరి వరుసలో నిలిచాయి.. గతంలో నిజామాబాద్, మెదక్, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలు మొదటి, ద్వితీయ స్థానాల్లో ఉండేవి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు టాప్-10లో చోటు దక్కేది. కాని ఈసారి ఆర్థిక సంవత్సరంలోని మొదటి నాలుగు నెలలకు సంబంధించిన వివరాలను రవాణాశాఖ విడుదల చేసింది. అందులో ఉమ్మడి జిల్లాలోని జోగులాంబ గద్వాల మొదటి స్థానాన్ని ఆక్రమించుకోగా, రెండోస్థానంలో మహబూబ్‌నగర్ జిల్లా నిలిచాయి. ఈ రెండు జిల్లాలకు అంతర్రాష్ట్ర సరిహద్దులు ఉండడంతో నిర్దేశించిన లక్ష్యానికి తగ్గట్లు ఆదాయం వచ్చింది. దీంతో మొదటి త్రైమాసికానికి సంబంధించిన లక్ష్యం కంటే ఎక్కువ ఆదాయాన్ని ఆర్జించడంలో ముందంజ వేశారు. మొత్తంగా నాలుగు జిల్లాలకు సంబంధించిన ఆదాయాన్ని పరిశీలిస్తే వందశాతం ఆదాయాన్ని ఆర్జించడంలో ఆర్టీఏ సఫలీకృతమైంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా జులై 31 నాటికి రూ. 46.57 కోట్లకుగాను ఆ శాఖ రూ. 47.38 కోట్లు సాధించింది. ఇచ్చిన దానికంటే ఎక్కువగానే అదనంగా రూ. 81 లక్షలను వసూలు చేసింది. రవాణాశాఖకు వాహనాల త్రైమాసిక పన్నులు, జీవిత కాల పన్నులు, ఫీజులు, సేవల పన్ను, జరిమానాలు, తదితర వాటి ద్వారా ప్రతి ఏటా ఆదాయం వస్తోంది.

జోగులాంబ గద్వాలకు రికార్డు స్థాయిలో ఆదాయం : ఉమ్మడి జిల్లాలోని జోగులాంబ గద్వాల జిల్లాకు ఈ ఏడాది తొలి నాలుగు నెలల్లో వంద శాతానికి మించి 116 శాతం లక్ష్యాన్ని సాధించింది. అంటే 16 శాతం అదనంగా ఆదాయాన్ని ప్రభుత్వ ఖజానాకు జమ చేసింది. ఈ జిల్లా లక్ష్యం రూ. 12.26 కోట్లు కాగా గత నెల చివరి నాటికి రూ. 14.26 కోట్లు వసూలు చేసింది. మహబూబ్‌నగర్ జిల్లా కూడా 109 శాతం సేకరించింది. ఇక నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలు 24, 25వ స్థానంలో ఉన్నాయి. ఇవి రెండు 85శాతం కంటే తక్కువగానే ఆదాయాన్ని ఆర్జించాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.

జిల్లా	లక్ష్యం (రూ.కోట్లలో)	వచ్చింది (రూ.కోట్లలో)
జోగులాంబ గద్వాల	12.26	14.26
మహబూబ్‌నగర్	18.80	20.00
నాగర్‌కర్నూల్	7.82	6.64
వనపర్తి	7.69	6.48

చెక్‌పోస్టులతో భారీగా ఆదాయం.. : ఉమ్మడి జిల్లాలో రెండు ప్రధాన మార్గాల్లో రవాణాశాఖ అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు ఉన్నాయి. అందులో ప్రధానమైనది జోగులాంబ గద్వాల

..మిగతా 3లో

తీజ్ సందడి.. 8,9లో.. తండాలకు తాకిడి

సామాజిక ఆరోగ్య 15లో.. కేంద్రాలకు మహర్దశ!

నేటి నుంచి
టీకా పంపిణీ



జిల్లాలో 2.12 లక్షల మంది చిన్నారుల గుర్తింపు
3,650 కేంద్రాల ఏర్పాటు
తట్టు, రూబెల్లా నివారణే లక్ష్యం
నేడు మంత్రి జూపల్లి చేతుల మీదుగా ప్రారంభం

న్యూస్‌టుడే - కందనూలు, పెద్దకొత్తపల్లి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుంది. అపరిశుభ్ర వాతావరణం నెలకొంటే పలు రకాల వ్యాధులు సోకుతాయి. అపరిశుభ్రత కారణంగా సోకే వ్యాధుల్లో తట్టు, రూబెల్లా ఒకటి. అపరిశుభ్రత కారణంగా ప్రధానంగా పిల్లలు, గర్భిణులకు తట్టు, రూబెల్లా వంటి వ్యాధులు వ్యాపిస్తున్నాయి. ఈ వ్యాధి ప్రభావానికి గురవుతున్న చిన్నారులు, గర్భిణులు రక్తహీనత, ఆకలి మందగించడం, బలహీనంగా మారడం లాంటి లక్షణాలతో బాధపడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తట్టు, రూబెల్లా వ్యాధులను సమూలంగా నిర్మించాలని కంకణం కట్టుకొన్నాయి. ఈ వ్యాధులను 2020వ సంవత్సరంలోపు నివారించాలన్న లక్ష్యంతో గురువారం నుంచి ఎంఆర్(మీజిల్స్, రూబెల్లా) టీకా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలోని చిన్నారులకు సెప్టెంబరు 25వ తేదీ వరకు విడతల వారీగా ఎంఆర్ టీకాలను వేయడానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, టీకాల విభాగం సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు.

జిల్లాలోని నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నియోజకవర్గాల్లోని 20 మండలాల్లోగల 9 నెలలు నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లందరికీ గురువారం నుంచి టీకా వేయనున్నారు. జిల్లాలో 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు వయసుగల పిల్లలకు ఒక డోస్ ఎంఆర్ టీకాను వేస్తారు.

గతంలో ఉన్న తట్టు(మీజిల్స్) 1వ మోతాదు, 2వ మోతాదు టీకాల స్థానంలో ఈ టీకాను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. గతంలో చిన్నారులకు ఇచ్చిన టీకాలతో సంబంధం లేకుండా ఈ టీకాను

..మిగతా 3లో



పెద్దకొత్తపల్లిలో టీకాల ప్రయోజనంపై ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

అసాంఘిక కార్యకలాపాలపై
ఉక్కుపాదం

శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు ఉక్కుపాదం మోపడానికి నడుం బిగించారు. అక్రమ వసూళ్లపై దృష్టి సారిస్తూ మద్యం ప్రియుల ఆటకట్టుకు పోలీసు అధికారులకు దృష్టి సారిస్తున్నారు. ప్రధానంగా.. వినాయక చవితి ఉత్సవాల సమయంలో ఎక్కువగా చందాల వసూళ్లు సమస్యగా మారుతోంది. చందాలను వసూలు చేసేవారిని గుర్తించి వారిపై కఠిన చర్యలను తీసుకోవాలని పోలీసు అధికారులు నిర్ణయించారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలను నడిపేవారిని వారం రోజులపాటు జైలుకు పంపనున్నారు.

అక్రమ వసూళ్లు అరికట్టడంపై దృష్టి
బాధ్యులపై కేసుల నమోదుకు ఆదేశం
మద్యం కేసు నమోదైతే ఏడు రోజులు జైలుకు

నాగర్‌కర్నూల్ : జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టుకు పోలీసులు పక్కా ప్రణాళికను రూపొందించారు. అక్రమ వసూళ్లకు పాల్పడేవారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ పోలీస్ అధికారులను ఇప్పటికే ఆదేశించారు. సంఘాలు, ఉత్సవాలు, సభలు, సమావేశాల పేరుతో బలవంతపు వసూళ్లకు పాల్పడితే చర్యలు తీసుకోవాలని ఆయా పోలీస్‌స్టేషన్ల అధికారులకు సూచించారు. ఇటీవలే కొంత మంది ఉత్సవాల పేరుతో, మరికొందరు సభలు, సమావేశాల పేరుతో డబ్బులను వసూలు చేసేందుకు యత్నించారు. ఈ సంఘటనపై విచారణ చేయించిన జిల్లా ఎస్పీ కల్మేశ్వర్ సింగనవార్ విచారణ అనంతరం బాధ్యులపై కేసులు నమోదు చేశారు. ప్రతి సంవత్సరం ఉత్సవాలు వచ్చినా, పండుగల సీజన్లలో బలవంతపు వసూళ్ల దందా మొదలవుతుంది. ప్రస్తుతం వినాయక ఉత్సవాల పేరుతో చందాల వసూళ్లు ఊపందుకోనున్నాయి. జిల్లాలోని వివిధ పుణ్యస్థలాలను దర్శించుకునేందుకు వివిధ జిల్లాలలతోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన యాత్రికులు పెద్ద సంఖ్యలో జిల్లాకు వస్తున్నారు. వారి వాహనాలకు అడ్డుగా రాళ్లు, కర్రలు పెట్టి ఆపి మరీ కొందరు డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రధానంగా కర్నూలు జిల్లా శ్రీశైలానికి వెళ్లే యాత్రికుల నుంచి భారీ ఎత్తున డబ్బు దండుకొంటున్నారు. అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ ప్రధాన రహదారులపై కొన్ని గ్రూపులు ఇదే పనిగా వసూలు చేస్తున్నాయి. కొనసాగుతున్నాయి. దీంతో ఏటా లక్షల రూపాయలు వారి చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి. జిల్లాలోని వివిధ మండలాల్లో బలవంతపు వసూళ్ల ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతుండటంతో ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్ కఠిన చర్యలకు ఉపక్రమించారు. ఇటీవలే ఓ రాజకీయ పార్టీకి చెందిన కొంత మంది నాయకులు, కార్యకర్తలు బలవంతపు వసూళ్లకు పాల్పడిన సంఘటనలో కేసులు నమోదు చేశారు. ఓ సంఘానికి చెందిన కొంత మంది నాయకులు వ్యాపారులు, ప్రైవేటు విద్యా సంస్థల నుంచి ఇలాంటి ఘటనలకు పాల్పడిన కారణంగా కేసు

..మిగతా 3లో



నాగర్‌కర్నూల్ : జిల్లా పోలీసు కార్యాలయం

బీసీల సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం

కందనూలు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తోందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పిడికిళ్ల శ్రీనువాసులు విమర్శించారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులస్తులను వర్గాలుగా విభజించి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్య వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు బీసీ సంక్షేమం గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల కోసం కోట్లాది రూపాయలను నీళ్లప్రాయంగా ఖర్చుచేస్తున్న ప్రభుత్వం పేదలకోసం రెండు పండక గదుల ఇళ్ల నిర్మాణాలకు నిధులను కేటాయించడానికి చేతులు రావడంలేదని దుయ్యబట్టారు. పోరాడది సాధించుకొన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గానికి చెందిన ప్రజల సమస్యలు పెరిగిపోతున్నాయేగానీ తగ్గడం లేదన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బీసీల జనాభా శాతం ప్రకారం నిధులు మంజూరు చేయాలన్నారు. లేనిపక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో నిరంతర పోరాటలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు తిరుపతయ్య, రామకృష్ణాగౌడ్, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కమలేశ్ చంద్ర కమిటీ సిఫార్సులను అమలు చేయాలి

కందనూలు, న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగుల పనితీరు, ఆర్థిక పరిస్థితులు, వేతనాల పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వం నియమించిన కమలేశ్ చంద్ర కమిటీ సిఫార్సులను వెంటనే అమలుచేయాలని గ్రామీణ తపాలా సంఘం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంత్ డిమాండ్ చేశారు. తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నాగర్‌కర్నూల్ పట్టణంలోని బుధవారం తపాలా కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పని భారం తదితర అంశాలపై అధ్యయనం చేయడానికి నియమించిన కమలేశ్ చంద్ర కమిటీ దేశవ్యాప్తంగా సర్వే నిర్వహించి 9 నెలల క్రితం కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేసిందన్నారు. ఆ నివేదికను అందజేసి 9 నెలలు దాటినా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తోందని ప్రశ్నించారు. తపాలా ఉద్యోగులకు క్యాట్ దిల్లీ, క్యాట్ మద్రాస్ తీర్పులను అనుసరించి పింఛన్ సౌకర్యం కల్పించాలని, లక్ష్యాల పేరిట ఉద్యోగులను మానసికంగా వేధించడం తగదన్నారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డీఆర్‌వో మధుసూదన్‌నాయక్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.బాల్‌నర్సింహ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్ము భరత్, తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు శంకరయ్య, రవి, లక్ష్మీకాంత్, పరమేశ్వర్, రాము, పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రిలే నిరాహార దీక్ష నిర్వహిస్తున్న తపాలా ఉద్యోగులు

ప్రత్యేక రాష్ట్రంలో పెరుగుతున్న కష్టాలు

టీమాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగయ్య

కల్వకుర్తి, న్యూస్‌టుడే : జీవితాలు బాగుపడతాయని పోరాడి సాధించుకొన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో సమస్యలను పరిష్కారానికి నోచుకోకపోగా కష్టాలు పెరుగుతున్నాయని టీ మాస్ ఫోరం రాష్ట్ర కమిటీ సభ్యుడు జంగయ్య, పీఆర్ఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు పరశురాములు అన్నారు. బుధవారం పట్టణంలోని టీఎస్‌యూటీఎఫ్ భవనంలో తెలంగాణ ప్రజా సామాజిక సంఘాల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పుణ్యమాఅని తెలంగాణ రాష్ట్ర సాధనకోసం పోరాడిన వారి ఆశలు గల్లంతయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన వనరులు మనకే దక్కించుకోవడానికి పోరాటం చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చిన పాలకులకు తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 93 శాతంగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ, మైనార్టీలు సామాజిక న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, అణగారిన కులాలను రాష్ట్ర పాలకులు అణగదొక్కాలనే ప్రయత్నంలో ఉన్నారని వారు ఆరోపించారు. సబ్ ప్లాన్ల నిధులు దారి మళ్లించాలని చూస్తున్నారని, యువతకు నిరుద్యోగులను చేసి వీధిపాలు చేశారని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు తెలంగాణ ప్రభుత్వం అమ్ముడుపోతోందని ఆరోపించారు. ఈ నెల 20న నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో జరగనున్న జిల్లా టీమాస్ సదస్సులో అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సదస్సుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సమావేశంలో బీసీ సబ్ ప్లాన్ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏపీ మల్లయ్య, వివిధ సంఘా నాయకులు విష్ణు, రమేష్‌నాయక్, ఉపాధ్యక్షుడు సర్దార్‌నాయక్, శ్రీనివాసులు, బాల్‌రెడ్డి, శివ, రామస్వామి, రాజేందర్, మురళి, జంగయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్త జిల్లాల ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలి

కందనూలు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాలను ప్రాతిపదికన తీసుకొని ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అరవిందాచారి డిమాండ్ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్‌లోని పంచాయతీరాజ్ అతిథిగృహంలో నిర్వహించిన ఆ సంఘం కార్యకర్తల సమావేశంలో అరవిందాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ నియామకాలను కొత్త జిల్లాల ప్రాతిపదికన చేపడితే నిరుద్యోగ యువతకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయల ఖాళీలపై సర్వే నిర్వహించి ప్రభుత్వానికి వాస్తవ నివేదిక అందజేయాలన్నారు. లేనిపక్షంలో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కార్తీక్, సురేందర్, శివశంకర్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

మన్యంకొండ ఆలయ ధర్మకర్త మృతి


అలహరి నారాయణ స్వామి (పాత చిత్రం)

మహబూబ్‌నగర్ గ్రామీణం, న్యూస్‌టుడే : పాలమూరు తిరుపతిగా పిలుచుకునే మన్యంకొండ దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త, ఆలయ ఛైర్మన్ అలహరి నారాయణస్వామి (75) బుధవారం రాత్రి మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణస్వామి మహబూబ్‌నగర్ మండలంలోని ఆయన స్వస్థలం కోటకదిరలో నివాసంలో తుదిశ్వాస వదిలారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అలహరి నారాయణస్వామి పూర్వీకులైన అలహరి కేశవయ్యస్వామికి శ్రీవేంకటేశ్వరస్వామి కలలో వచ్చి మన్యంకొండ గుట్టల్లో తాను శిలనై ఉన్నానని, తనను స్థాపించి కొలిస్తే ఇలలో భక్తులను సంరక్షిస్తుంటానని చెప్పినట్లు వాడుకలో ఉంది. ఈ ప్రకారంగానే కేశవయ్యస్వామి మన్యంకొండ గుట్టల్లో వెతుకుతుంటే ఒక గుహలో శిలారూపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి గుర్తించి స్థాపించారు. ఇలా స్థాపించిన వెంకటేశ్వరస్వామిని అలహరి కేశవయ్యస్వామి కుమారుడు అలహరి రామయ్యస్వామి వెలుగులోకి తీసుకొచ్చారని, తదనంతరం మన్యంకొండ గుట్టకు కాలిన డక బాట వేయించారని, కాలానుగుణంగా ఘాట్‌రోడ్డు సైతం నిర్మాణం చేశారని చెబుతారు. రామయ్యస్వామి మరణానంతరం ఆయన కుమారుడైన అలహరి నారాయణస్వామి మన్యంకొండను ఈ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలోనే గుర్తింపులోకి తెచ్చారు. దేవస్థానానికి వంశపారంపర్య ధర్మకర్తగా ఉంటూనే ఛైర్మన్‌గా కొనసాగుతూ వచ్చారు. గడిచిన 30 ఏళ్లలో మన్యంకొండ అభివృద్ధికి కాంగ్రెస్, తెదేపా హయాంలో మాజీ మంత్రులు పులివీరన్న, పి.చంద్రశేఖర్ అలాగే మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో ఎంతో అభివృద్ధి చేశారు. తాజాగా తెలంగాణ ఏర్పాటు అనంతరం ప్రస్తుత ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో మన్యంకొండకు రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణానికి, తేరు బజారులో భక్తుల సౌకర్యార్థం ఇరవై గదుల అతిథిగృహ నిర్మాణం కోసం కృషి చేశారు. అలహరి నారాయణస్వామి అకాల మృతికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, ఓబులాయపల్లి, కోటకదిర గ్రామాల సర్పంచులు రామకిష్టమ్మ, మల్లు ప్రియాంక, ఎంపీటీసీ మల్లు దేవేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కృష్ణ, మన్యంకొండ కార్యనిర్వాహణ అధికారి వెంకటాచారి సంతాపం తెలియజేశారు. గురువారం మధ్యాహ్నం తరవాత నారాయణస్వామి అంత్యక్రియలు కోటకదిరలో జరుగుతాయని మన్యంకొండ ఆలయ పర్యవేక్షణాధికారి నిత్యానందం తెలిపారు.

వాచ్‌మన్ అనుమానాస్పద మృతి

గోల్కొండ, న్యూస్‌టుడే : అనుమానాస్పద స్థితిలో ఓ వాచ్‌మన్ మృతి చెందాడు. పొట్ట చేత పట్టుకుని నగరానికి వలస వచ్చిన 20 రోజుల్లోనే ఈ సంఘటన జరిగింది. గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఫయాజ్ కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కోడేరు గ్రామానికి చెందిన సంజీవ(32) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సంజీవను బరువుతో కూడిన పనులు చేయవద్దని వైద్యులు చెప్పడంతో 20 రోజుల క్రితం భార్య జ్యోతి, ముగ్గురు పిల్లలతో నగరానికి వచ్చాడు. టోలిచౌకి విరాటునగర్‌లో నిర్మిస్తున్న ఓ భవనానికి వాచ్‌మన్‌గా పని చేస్తున్నాడు. అయితే బుధవారం రాత్రి అదే భవనం ముందు సంజీవ రక్తపు మడుగులో పడి ఉన్నాడు. ఇది గమనించిన స్థానికులు హత్యకు గురై ఉంటాడనే అనుమానంతో అతని భార్య జ్యోతికి సమాచారమిచ్చారు. దీంతో ఆమె వచ్చి చూడగా భర్త మృతి చెంది ఉన్నాడు. దీంతో ఆమె బోరున విలపించింది. మృతునికి ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధి ఉందని, దీని వల్ల అనారోగ్యంతో రక్తం కక్కుకుని మృతి చెంది ఉంటాడని ఇన్‌స్పెక్టర్ సయ్యద్ ఫయాజ్ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం మార్చురీకి తరలించారు. అయితే ఘటన జరిగిన గంట సేపటికి కూడా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకోకపోవడం గమనార్హం.

ఎన్‌ఆర్‌ఐలు విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలి


రవిప్రకాశ్‌రెడ్డిని సన్మానిస్తున్న పీయూ అధికారులు

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రవాస భారతీయులు పాలమూరు విశ్వవిద్యాలయ అభివృద్ధికి సహకరించాలని పాలమూరు విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య రాజారత్నం కోరారు. బుధవారం పాలమూరు విశ్వవిద్యాలయానికి వచ్చిన ఎన్‌ఆర్ఐ మేరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డిని సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు. అమెరికాలోని విశ్వవిద్యాలయాలతో పాలమూరు విశ్వవిద్యాలయానికి ఒప్పందాలు కుదిర్చిందేందుకు కృషి చేయాలని కోరారు. దీని ద్వారా విద్య అభివృద్ధి సాధ్యం అవుతుందని, విద్యార్థులకు మరింత ప్రమాణాలతో కూడిన విద్య అందించేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విశ్వవిద్యాలయ అభివృద్ధికి సైతం ఎన్‌ఆర్‌ఐలు తమవంతుగా ఆర్థిక సహాయం అందించాలని కోరారు. రిజిస్ట్రార్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి దాతల సహకారం కూడా అవసరమని చెప్పారు. ప్రవాస భారతీయుడు మేరెడ్డి రవిప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ అమెరికాలోని ప్రవాస భారతీయులతో చర్చించి విశ్వవిద్యాలయానికి సహాయం అందించేందుకు ముందుకు వస్తామని అన్నారు. పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథాచారి పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

(మొదటిపేజీ తరవాయి) నమోదు చేశారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే..: రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారకులవుతున్న తాగుబోతు డ్రైవర్లపై పోలీసులు నిక్కచ్చిగా వ్యవహరిస్తున్నారు. మద్యం తాగి వాహనం నడిపిన ఓ వ్యక్తికి 7 రోజుల జైలు శిక్ష పడేలా జిల్లాలో మొదటి సారిగా పోలీసులు చర్యలు తీసుకున్నారు. మద్యం తాగి వాహనం నడివారిని నియంత్రించేందుకు ప్రతి రోజు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇలా మద్యం తాగి వాహనాలను నడుపుతున్న వారిపై ప్రతినెలా 450 నుంచి 500 కేసులు నమోదవుతున్నాయి. మొదటి విడతలో జరిమానాలు విధించి, అనంతరం కేసుల నమోదును కఠినం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. గుట్కా, కల్తీ, నకిలీ పదార్థాల విక్రయాలపై దృష్టి సారించారు. ఇందులోనే భాగంగానే ఇటీవల కాలంలో పోలీసులు జరిపిన దాడుల్లో కల్తీలకు సంబంధించి 100 కేసులు, నకిలీలకు సంబంధించి 7 కేసులు నమోదు చేశారు.



శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే చర్యలు: జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్పించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. బలవంతపు వసూళ్లకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. నిబంధనలకు వ్యతిరేకంగా ఆహార పదార్థాలను కల్తీచేసి, నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవు. మద్యం సేవించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం.

- కల్మేశ్వర్ సింగెనవార్, ఎస్పీ

రవాణాశాఖ ఆదాయంలో వెనుకంజ


విద్యా సంస్థల బస్సును తనిఖీ చేస్తున్న ఆర్టీఏ అధికారులు

(మొదటిపేజీ తరవాయి) జిల్లాలోని అలంపూర్ వద్ద ఉంది. ఆంధ్రప్రదేశ్-తెలంగాణ సరిహద్దున ఉన్న ఈ జాతీయ రహదారి నుంచి నిత్యం వేలాది వాహనాలు ఇతర రాష్ట్రాలకు వెళ్తుంటాయి. ప్రధానంగా బెంగళూర్, చెన్నై, తిరువనంతపురం, తిరుపతి, కడప, కర్నూల్ ఇతర ప్రాంతాలకు వాహనాలు వివిధ రకాల సరకులతో వెళ్తుంటాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా వాహనాలు అనుమతి పత్రాలను పొందాల్సి ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయం వస్తోంది. ఈ చెక్‌పోస్టులో 15 మంది ఆర్టీఏ అధికారులు ఉన్నారు. అందులో 12 మంది ఏఎంవీఐలు కాగా ముగ్గురు ఎంవీఐలు ఉన్నారు. అదేవిధంగా మరో మార్గం మహబూబ్‌నగర్-కర్ణాటక రాష్ట్రాల్లోని కృష్ణా సమీపంలో అంతర్రాష్ట్ర రవాణా చెక్‌పోస్టు ద్వారా బాగానే ఆదాయం వస్తోంది. ఇక్కడ కూడా ఒక ఎంవీఐతోపాటు నలుగురు ఏఎంవీఐలు పని చేస్తున్నారు. ఈ రెండు చెక్‌పోస్టుల ద్వారా తెలంగాణ రాష్ట్రంలోకి రావాలన్నా, ఈ రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు వెళ్లాలన్నా చెక్‌పోస్టుల నుంచి అనుమతి పత్రాలను తీసుకోవాల్సిందే.

డీటీవోలు లేకపోవడం వల్లనే.. : జిల్లా రవాణాశాఖ కార్యాలయాలకు అధికారులు లేకపోవడంతోనే నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు తక్కువ ఆదాయం వస్తోంది. గద్వాల డీటీవోగా లక్ష్మి పని చేస్తుండగా, మహబూబ్‌నగర్ జిల్లా డీటీవోగా మమత పని చేస్తూనే డీటీసీగా వ్యవహరిస్తున్నారు. వారిద్దరికే నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల బాధ్యతలను అప్పగించారు. ఈ రెండు జిల్లాలకు సంబంధించిన డీటీవోలు సర్దార్ అహ్మద్, మహేందర్‌సింగ్ గత జూన్‌లో ఉద్యోగ విరమణ చేశారు. నాటి నుంచి నేటి వరకు ఆ జిల్లాలకు ఆర్టీఏ అధికారిని ప్రభుత్వం నియమించలేదు. దీంతో ఆయా జిల్లాలకు సంబంధించిన దస్త్రాల పరిశీలనలో కొంత జాప్యం జరుగుతుంది. ఈ జిల్లాల్లో డీటీవో అధికారి అందుబాటులో లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. దీని వల్ల రవాణాశాఖ సేవలకు అంతరాయం కలుగుతోంది. పర్యవేక్షణ, పరిశీలన, తదితర వాటిలో ఆర్టీఏ కొంత వెనుకబడి ఉంది. వనపర్తి పరిధిలోకి వచ్చే పెబ్బేరు, నాగర్‌కర్నూల్ జిల్లాలోకి వచ్చే కల్వకుర్తి ఎంవీఐ కార్యాలయాల్లో కూడా అధికారులు లేరు. ఆదాయం తగ్గడానికి ఇదీ ఒక కారణమేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పర్యవేక్షణ చేస్తున్నాం : ఉమ్మడి జిల్లాలోని అన్ని ఆర్టీఏ కార్యాలయాల పరిధిలో రవాణాశాఖ సేవలను అందించడానికి కృషి చేస్తున్నాం. ఎక్కడ ఎలాంటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో డీటీవో పోస్టులతోపాటు ఎంవీఐల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయడానికి మంత్రి మహేందర్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకవెళ్లాం. త్వరలోనే ఈ పోస్టులు కూడా భర్తీ అయ్యే అవకాశం ఉంది.

- మమత, డీటీసీ

నేటి నుంచి టీకా పంపిణీ

టీకా కోసం గుర్తించిన చిన్నారుల సంఖ్య :	2,12,894
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు :	1,00,482
ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు :	42,987
అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు :	28,425
ఇళ్లవద్దగల చిన్నారులు :	41,000

(మొదటిపేజీ తరవాయి) వేయొచ్చని వైద్య, ఆరోగ్య, టీకా కార్యక్రమాల అధికారులు చెబుతున్నారు. వీటిని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు బాలింతలు, గర్భిణులకు వేయనున్నారు. ఈ మేరకు ఎంఆర్ టీకావల్ల కలిగే ప్రయోజనాలపై ఇప్పటికే జిల్లావ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. పట్టణాలు, గ్రామాల్లో విద్యార్థులతో ఊరేగింపులను నిర్వహించారు. వైద్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి టీకా ఆవశ్యకతపై వివరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా వ్యాప్తంగాగల ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాలు, కస్తూర్బా గురుకుల విద్యాలయాల్లో ఎంఆర్ టీకాలను వేయడానికి ఏర్పాట్లు చేశారు. జిల్లాలో 2,12,894 మంది చిన్నారులకు ఎంఆర్ టీకాను వేయనున్నారు. ఈ టీకా కార్యక్రమం కోసం వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు 3,650 కేంద్రాలను గుర్తించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు టీకా కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారు.


లట్టుపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

ఏర్పాట్లు పూర్తి చేశాం

జిల్లా వ్యాప్తంగా ఎంఆర్ టీకాలు వేయడానికి 2.12 లక్షల మంది చిన్నారులను గుర్తించాం. గుర్తించిన ప్రతి చిన్నారితోపాటు గర్భిణులకు టీకాలు వేస్తాం. వీరందరికి సరిపడా టీకా అందుబాటులో ఉంది. టీకాల కోసం జిల్లాలో 3,650 కేంద్రాలను ఏర్పాటు చేశాం. టీకాలపై ఎలాంటి అపోహలు పడొద్దు. తల్లిదండ్రులు తమ పిల్లలకు నిర్భయంగా టీకాలు వేయించాలి.

- డా. సుధాకర్‌లాల్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి

అందరూ సహకరించాలి

జిల్లాలో గురువారం నుంచి ఎంఆర్ టీకాలను వేస్తున్నాం. జిల్లాలో గుర్తించిన పాఠశాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు వేస్తున్నాం. చిన్నారులు, గర్భిణులకు టీకా ఆవశ్యకతపై విస్తృతంగా ప్రచారం చేశాం. చిన్నారులు, గర్భిణులకు టీకాలు వేయించాలి. జిల్లాలో ఈ కార్యక్రమం విజయవంతానికి ప్రజలందరూ సహకరించాలి.

- డి.సాయినాథ్, జిల్లా టీకాల అధికారి(డీఐవో)

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	సుగుణ
ఫాంరేటు	76–00	78–00
రిటైల్	90–00	93–00
డ్రెస్డ్	126–00	135–00
స్కిన్‌లెస్	149–00	158–00

కొల్లాపూర్

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

గోప్లాపూర్(పాన్‌గల్), న్యూస్‌టుడే : మండల పరిధిలోని గోప్లాపూర్‌కు చెందిన మల్లయ్య అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్నాడు. దీంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 10 వేలు మంజూరు చేశారు. మంజూరైన చెక్కును బుధవారం మంత్రి జూపల్లి తనయుడు జూపల్లి అరుణ్, జడ్పీటీసీ సభ్యుడు రవి, విండో ఛైర్మన్ బాల్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో తెరాస నాయకులు నారాయణరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పుల్లారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

22న మండలస్థాయి క్రీడలకు ఎంపికలు

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఆధ్వర్యంలో ఈనెల 22న మండలస్థాయి క్రీడలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పెద్దకొత్తపల్లి జీహెచ్‌ఎం బ్రహ్మాచారి తెలిపారు. ఈ మేరకు బుధవారం మండల పరిధిలోని ఉన్నత పాఠశాలల పీఈటీలతో సమావేశమై క్రీడలపై చర్చించారు. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ పోటీలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల ఆయా పాఠశాలల వారు క్రీడాకారుల బోనఫైడ్, ఆధార్ నఖలు కాపీలతో సంప్రదించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే చరవాణి సంఖ్య 8464014972 సంప్రదించాలని సూచించారు.

విద్యుత్తు తీగలు అస్తవ్యస్తం..



కోడేరులో ప్రమాదకరంగా ఉన్న నియంత్రిక

న్యూస్‌టుడే, కోడేరు

గ్రామపంచాయతీకి వచ్చే నిధులతో విద్యుత్తుశాఖకు ప్రతి ఏటా డబ్బులు చెల్లిస్తున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో విద్యుత్తు తీగలు సరిగా లేకపోవడంతో గాలొచ్చినా వానొచ్చినా విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. తీగలను సరిచేయాలని ఎంత చెప్పినా వినడం లేదని.. దీంతో రాత్రిళ్లు దోమలతో సహవాసం చేస్తున్నామని వివిధ గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ దుస్థితి కోడేరు, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి మండలాల్లో నెలకొంది.

ఇదీ పరిస్థితి.. : గ్రామాల్లోని కొత్త కాలనీల్లో విద్యుత్తు తీగలు ఎక్కడ కూడా సరిగా ఏర్పాటు చేయలేదు. విద్యుత్తు స్తంభాలకు కాసారాలు లేకుండా తీగలను చుట్టారు. దీంతో చిన్న గాలికే తీగలు ఒకదానికొకటి కలుసుకుని సరఫరా నిలిచిపోతోంది. రాత్రి వేళల్లో విద్యుత్తు పోతే మరమ్మతులు చేసేందుకు సిబ్బంది కూడా అందుబాటులో ఉండడం లేదని నాగులపల్లి, కోడేరు, సింగాయిపల్లి, జనుంపల్లి, తీగలపల్లి

గాలివానలకు అంతరాయం

గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి పెద్దకొత్తపల్లి మండలంలోని నాయినోనిపల్లి, సాతాపూర్, చెన్నపురావుపల్లి, మారెడుమాన్‌దిన్నె తదితర గ్రామాల్లో, కొల్లాపూర్ మండలంలోని కుడికిల్ల, మొల్లచింతలపల్లి, బోరబండతండా, పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం, పెంట్లవెల్లిలో ఉంది. ఇదిలా ఉండగా కోడేరులో రాత్రివేళలో నిత్యం నియంత్రిక వద్ద జంపర్లు ఎగిరిపోవడంతో సగం వీధులు చీకటిమయంగా మారుతున్నాయి. వాటిని సరిచేయడానికి విద్యుత్తు సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో ఉప కేంద్రంలోని ఆపరేటర్లను పిలిపించి మరమ్మతులు చేయించాల్సి వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు.

ఎందుకిలా.. : విద్యుత్తు నియంత్రికల వద్ద ఏర్పాటు చేసిన ఎర్తింగ్‌లు సరిగా లేకపోవడం, నాణ్యమైన సామగ్రిని వినియోగించకపోవడంతో విద్యుత్తు సమస్యలు తలెత్తుతున్నాయని సర్పంచులు తెలిపారు. కోడేరు మండలం మైలారం, సింగాయిపల్లి, రాజాపూర్, జనుంపల్లి, తీగలపల్లి గ్రామాల్లో ఇళ్లకు విద్యుత్తు సరఫరా అవుతోంది. దీంతో ఇళ్లలోని పంకాలు, టీవీలు, ట్యూబ్‌లైట్లు కాలిపోతున్నాయి. సింగాయిపల్లి తండాలో రెండు వారాల కిందట నలుగురు గిరిజనులు విద్యుదాఘాతానికి గురై చేతి వేళ్లు కాలిపోయాయి. అదేవిధంగా కొన్ని నియంత్రికలకు ఆన్ ఆఫ్ స్విచ్ఛులు లేకపోవడంతో ఇంట్లో విద్యుత్తు సమస్య తలెత్తితే నియంత్రికను నిలిపివేసే సౌకర్యం లేకుండా పోతోంది. లైన్‌మెన్లకు సమాచారం

పట్టించుకోని అధికారులు



కాసారం లేకుండా ఏర్పాటుచేసిన విద్యుత్తు తీగలు

ఇస్తే వారు ఉపకేంద్రాల్లో ఎల్‌సీ తీసుకొని సమస్య పరిష్కరించుకోవాల్సి వస్తోంది.

సమస్య పరిష్కరిస్తాం..

గ్రామాల్లో విద్యుత్తు తీగలను సరిచేసే కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తాం. ఎర్తింగ్ గుంతల వద్ద సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సరి చేయిస్తాం. ఇప్పటికే కొన్ని సరి చేశారు. ప్రస్తుతం విద్యుత్తు సరఫరా గతంలో కంటే మెరుగ్గానే ఉంది. చిన్న చిన్న సమస్యలను కూడా అధిగమిస్తాం.

- శంతన్ తేజ, ఏఈ, విద్యుత్తుశాఖ

ఘనంగా పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవం



పూజల్లో పాల్గొన్న సర్పంచి, గ్రామస్థులు

మాచిపల్లి(కోడేరు), న్యూస్‌టుడే : మండల పరిధిలోని మాచిపల్లిలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయాన్ని బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. గ్రామానికి చెందిన నెల్లి నారాయణరెడ్డి తన కుమారుడు డా. నెల్లి ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం రూ. రెండు లక్షలు వెచ్చించి ఆలయాన్ని పునః నిర్మించారు. ఈ కార్యక్రమంలో దాత నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, సర్పంచి పూర్ణచంద్రారెడ్డి, ఉప సర్పంచి రమేశ్, వార్డు సభ్యులు, నాయకులు గట్టయ్య, నాగరాజు, బాలస్వామి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పాఠశాలకు పంకాల వితరణ



పంకాలు అందజేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

రేమద్దుల(పాన్‌గల్), న్యూస్‌టుడే : మండల పరిధిలోని రేమద్దుల ప్రాథమికోన్నత పాఠశాలకు 10 పంకాలు, బోరు మరమ్మతుకు నగదును బుధవారం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రవీందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు పరమేశ్వర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఇటీవల పాఠశాలను సందర్శించిన యువజన కాంగ్రెస్ సభ్యులకు సమస్యలను వివరించడంతో స్పందించి తమవంతుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో కనీస వసతులు కల్పించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో సర్పంచి నాగమ్మ, యువజన కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి, రవీందర్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాధా మురళీకృష్ణ కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న మహిళలు

కొల్లాపూర్ పట్టణం, న్యూస్‌టుడే : శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని శ్రీకృష్ణనగర్ కాలనీ ఆలయంలో రాధా మురళీకృష్ణ కల్యాణం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, సంఘం నాయకులు వేణుగోపాల్‌యాదవ్, ఎల్లయ్య, బాలయ్య, బిచ్చయ్య, గోపన్న, మల్లయ్య, లింగస్వామి, బస్వలింగం, పరశురాముడు, కురుమయ్య, కొండల్, బాలకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

వృథా బోరుబావులను పూడ్చండి

పాన్‌గల్, న్యూస్‌టుడే : గ్రామాల్లో, వ్యవసాయ పొలాల్లో నిరుపయోగంగా ఉన్న బోరుబావులను యజమానులు స్వచ్ఛందంగా పూడ్చివేయాలని ఇన్‌ఛార్జి తహశీల్దార్ చక్రపాణి కోరారు. బుధవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఏదో ఓ చోట బోరుబావుల్లో చిన్నారులు పడడం జరుగుతుందని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకుందామన్నారు.

వాహనాలు రహదారులపై నిలిపితే చర్యలు

కొల్లాపూర్ పట్టణం : పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలు నిలిపితే చర్యలు తప్పవని ఎస్సై వెంకట సత్యనారాయణ చెప్పారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. దుకాణాల ఎదుట, రహదారులపై వాహనాలు నిలుపరాదన్నారు. రహదారి నిబంధనలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నీటిఎద్దడి తీర్చాలి



వినతిపత్రం అందజేస్తున్న తండావాసులు

గేమ్యానాయక్ తండా(కొల్లాపూర్ పట్టణం), న్యూస్‌టుడే : మండల పరిధిలోని గేమ్యానాయక్‌తండాలో నెలకొన్న నీటిఎద్దడిని తీర్చాలని గిరిజన సంఘం నాయకుడు అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట తండావాసులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ.. తండాలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని.. అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. నీటి కోసం వ్యవసాయ బోరుబావులను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు తండాను సందర్శించి సమస్యను పరిష్కరించాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ ఎక్బాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యాక్రమంలో నాయకులు బాలపీరు, భాస్కర్, తారాసింగ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మాచినేనిపల్లి(కొల్లాపూర్ పట్టణం), న్యూస్‌టుడే : గౌడ, గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని గౌడ సంఘం మండలాధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాచినేనిపల్లి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈత మొక్కల పెంపకానికి అయిదెకరాల భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని కోరారు. అనంతరం గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తమటం ఎల్లగౌడ్, సలహాదారులుగా బాలస్వామి, పెద్ద బాలస్వామి, అధ్యక్షుడిగా బాలగౌడ్, ఉపాధ్యక్షుడిగా ధనుంజయగౌడ్, ప్రధానకార్యదర్శిగా తిరుపతయ్యగౌడ్, కోశాధికారిగా కృష్ణయ్యగౌడ్, కార్యవర్గసభ్యులుగా మురళీగౌడ్, శరబందగౌడ్, లచ్చగౌడ్, రమేష్‌గౌడ్, శ్రీనివాసులుగౌడ్ ఎన్నికయ్యారు.

తాగునీరు కలుషితం



గేట్‌వాల్వ్‌లోకి మురుగు వెళ్తున్న దృశ్యం

కోడేరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఊరగుట్టన ఉన్న తాగు నీటి ట్యాంకు నుంచి ప్రతిరోజు గ్రామంలోకి నీటిని సరఫరా చేస్తారు. అదే పైపులైన్‌కు ప్రధాన కూడలి వద్ద గేట్‌వాల్వ్ ఏర్పాటు చేశారు. బస్టాండు పరిసర ప్రాంతంలో నిత్యం వాడే మురుగు నీరు కాల్వ నుంచి వచ్చి గేట్‌వాల్వ్ ఉన్న చోటే నిలుస్తోంది. దీంతో పక్కనే ఉన్న గేట్‌వాల్వ్‌లోకి చేరి తాగునీరు కలుషితమవుతోంది. అధికారులు, గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి గేట్‌వాల్వ్‌లోకి మురుగు చేరకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయాన్ని ఎంపీడీవో రాములు దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి చెప్పి చర్యలు చేపడుతామన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

వెలగొండ(చిన్నంబావి), న్యూస్‌టుడే : మండల పరిధిలోని వెలగొండ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాలస్వాస్త్య కార్యక్రమంలో భాగంగా బుధవారం 113 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కొందరు విద్యార్థులను మహబూబ్‌నగర్‌కు వెళ్లమని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సారా ఫిరదోస్, రామకృష్ణారెడ్డి, కిషోర్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్‌రెడ్డి, ఏఎన్ఎం జయసుధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేతి పంపు మరమ్మతు చేయండి

కోడేరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ఒకటోవార్డులో ఉన్న చేతి పంపు మరమ్మతుకు గురై నీటిఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వార్డులో ప్రజా కొళాయి లేకపోవడంతో ఉన్న చేతిపంపు నీటిని వాడుకుంటున్నామని తెలిపారు. నెల రోజులుగా చేతిపంపు పనిచేయడం లేదని.. అధికారులు స్పందించి మరమ్మతు చేయించాలని కోరారు. ఎంపీడీవో రాములును వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని.. వెంటనే పరిశీలించి మరమ్మతు చేయిస్తామన్నారు.

కొల్లాపూర్

పోలీస్‌స్టేషన్: 275133; పోలీస్ కంట్రోల్ రూం: 100; పోలీస్ సర్కిల్ కార్యాలయం: 275259; ఎండీఓ కార్యాలయం : 275130; ఐసీడీఎస్ కార్యాలయం: 275530; తహసిల్దార్ కార్యాలయం : 275139; ఫైర్ స్టేషన్: 101, 275164 ; సబ్ స్టేషన్ : 275149 ; అంబులెన్స్ : 108 ; ట్రాన్స్‌కో కార్యాలయం : 275134 ; గ్యాస్ ఏజెన్సీ : 275914 ; అవినీతి నిరోధక శాఖ: 9440446143

కొల్లాపూర్‌లో బుధవారం నాటి కూరగాయల ధరలు (కిలో. రూ.లలో)



టమాట : రూ. 40, వంకాయ : రూ. 20, కాకరకాయ : రూ. 40, చిక్కుడు : రూ. 40, పచ్చిమిర్చి : రూ. 80, ఉల్లిగడ్డ : రూ. 30, బెండకాయ : రూ. 20, ఆలుగడ్డ : రూ. 20, క్యాలీఫ్లవర్ : రూ. 30

కొల్లాపూర్

పచ్చని లోగిళ్లు.. ప్రభుత్వ కార్యాలయాలు



పచ్చదనంతో ఠాణా ఆవరణ

న్యూస్‌టుడే, కొల్లాపూర్

నియోజకవర్గ కేంద్రమైన కొల్లాపూర్‌లో పలు ప్రభుత్వ కార్యాలయాలు పచ్చని లోగిళ్లతో కళకళలాడుతున్నాయి. అధికారుల చొరవతో మొక్కలు నాటి వాటి పెరుగుదలకు ప్రోత్సాహం అందించారు. దీంతో పచ్చదనం పరుచుకుంది. ప్రధానంగా ఠాణా, ఎంపీడీవో కార్యాలయం, ఎస్సీ బాలికల వసతిగృహం, గాంధీ పాఠశాల, పట్టణంలోని మాధవస్వామినగర్ ఆలయ రహదారి, ఆర్అండ్‌బీ అతిథిగృహం, కేఎల్ఐ అతిథిగృహం ఆవరణ, ప్రభుత్వ సివిల్ ఆసుపత్రి ఆవరణ, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో చెట్లను పెంచడంతో పచ్చదనంతో నిండిపోయాయి. ఈ కార్యాలయాలు ఆహ్లాదకరంగా ఉన్నాయి.

* పచ్చదనం కోసం..: పట్టణంలోని ఠాణా ఆవరణలో ప్రహరీ పక్కన వివిధ రకాల మొక్కలు నాటి పెంచారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకటసత్యనారాయణ, పోలీసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పచ్చదనం కోసం కృషి చేస్తున్నారు. వీటి సంరక్షణ చేపట్టి మొక్కలు పెరిగి చెట్లుగా ఎదగడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రత్యేకంగా నీటి సరఫరా ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం వేళల్లో పోస్తున్నారు. ఎస్సీ బాలికల వసతి గృహం ఆవరణలో వార్డెన్ రాములమ్మ, విద్యార్థినులు మొక్కలు పెంచడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ప్రతి విద్యార్థినీ ఒక మొక్కను పెంచే విధంగా ఏర్పాటు చేసుకొని నీళ్లు పోస్తున్నారు. నేడు వసతిగృహ ఆవరణ పచ్చదనంతో నిండిపోయింది. గాంధీ పాఠశాలలో జీహెచ్ఎం తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు మొక్కల పెంపకానికి కృషి చేస్తున్నారు. విద్యార్థులను సమాయత్తపరుస్తూ పాఠశాల ఆవరణ చెట్లతో నిండిపోయే విధంగా మొక్కలను పెంచుతున్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో విరివిగా చెట్లను నాటి పచ్చదనం నిండిపోయే విధంగా చేస్తున్నారు. ప్రత్యేకంగా చెట్ల దగ్గర అరుగు నిర్మాణం చేయించారు. అదేవిధంగా అటవీశాఖ కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో చెట్లను పెంచడంతో పచ్చదనం ఏర్పడింది. మాధవస్వామి ఆలయ రహదారికి ఇరువైపులా ఆర్ డబ్ల్యూఎస్‌శాఖ అధికారులు, నగరపంచాయతీ అధికారులు మొక్కలు నాటి పెరిగే విధంగా చేశారు. పట్టణంలోని ప్రధానరోడ్డుకు ఇరువైపులా మధ్యలో చెట్లను నాటడంతో పట్టణం పచ్చదనం సంతరించుకుంది. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సందర్భంగా ప్రత్యేకంగా ట్యాంకర్‌తో నీళ్లను పోసి కాపాడుతున్నారు.



ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఇలా..



ఎస్సీ బాలికల వసతిగృహంలో చెట్లకు నీళ్లు పోస్తున్న విద్యార్థినులు



మాధవస్వామి ఆలయ రహదారికి ఇరువైపులా చెట్లు



ప్రశాంత వాతావరణం కోసం..: పోలీస్‌స్టేషన్ ఆవరణ ప్రశాంతంగా ఉండడానికి వివిధ రకాల మొక్కలు నాటి పెంచుతున్నాం. నేడు ఆవరణ పచ్చదనంతో నిండిపోయింది. సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నాటిన మొక్కలు పెరిగే విధంగా ప్రతి ఒక్కరం బాధ్యత తీసుకున్నాం. పచ్చదనంతో పోలీస్‌స్టేషన్ ఆవరణ నిండిపోయింది.

- వెంకటసత్యనారాయణ, ఎస్సై, కొల్లాపూర్



సిబ్బంది సహకారంతో.. : సిబ్బంది సహకారంతో ఎంపీడీవో కార్యాలయ ఆవరణ పచ్చదనంతో కళకళలాడుతుంది. ప్రహరీ పక్కన, ఆవరణలోని ఖాళీస్థలాల్లో మొక్కలు నాటి పెరిగే విధంగా చేశాం. దీంతో వివిధ పనులపై వచ్చే ప్రజలకు ఆవరణలో చెట్ల కింద ఉండే విధంగా అరుగులు నిర్మాణం చేయించాం. నాటిన మొక్కలు ఎండిపోకుండా చేస్తున్నాం.

- నాసరురెడ్డి, ఎంపీడీవో, కొల్లాపూర్

సరైన వివరాలు ఇవ్వాలి

అంకిరావుపల్లి(కొల్లాపూర్ పట్టణం), న్యూస్‌టుడే : సమాచార హక్కు చట్టం కింద తమకు సరైన వివరాలు అందడం లేదని గ్రామానికి చెందిన కల్పన, ఎల్లయ్య ఆరోపించారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. అంకిరావుపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల వివరాల కోసం సమాచారం హక్కు చట్టం కింద కోరగా జిల్లా ఐసీడీఎస్ కేంద్రం నుంచి ఇచ్చిన వివరాలు, కొల్లాపూర్ కార్యాలయంలో ఇచ్చిన వివరాలు సరిగా లేవని ఆరోపించారు. సరైన వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై సీడీపీవో వెంకటరమణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఫిర్యాదుదారులకు అడిగిన సమాచారం కేంద్రాలను పరిశీలించిన వెంటనే అందజేశామని తెలిపారు.

సారా అమ్మకాలు మానిన వారికి రుణాలు

తూంకుంట (వీపనగండ్ల), న్యూస్‌టుడే : సారా తయారీ, విక్రయం మానుకొన్న వారికి ప్రభుత్వం రూ. రెండు లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందని అబ్కారీ సీఐ ఓంకార్, ఎంపీడీవో అఫ్జలుద్దీన్ చెప్పారు. బుధవారం మండల పరిధిలోని గోపల్‌దిన్నెలో మిట్టకడప కాశీం, తూంకుంటలో బోరెల్లి సుందరమ్మలకు మంజూరైన సాయంతో కిరాణ దుకాణాలను ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అక్తరున్నిషాబేగం, అబ్కారీ పోలీసులు ఉన్నారు.



కిరాణ దుకాణంలో అబ్కారీ సీఐ, ఎంపీడీవో తదితరులు

బెల్లం పట్టివేత

పెంట్లవెల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రం సమీపంలోని మంచాలకట్ట నుండి బోయలపల్లెకు బుధవారం సాయంత్రం 80 కిలోల బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్న బోయలపల్లెకు చెందిన జల్లి కృష్ణయ్యను పట్టుకుని అబ్కారీ పోలీసులకు అప్పగించినట్లు ఎస్సై నిమ్మల సైదయ్య తెలిపారు.

మొక్కలు విరివిగా నాటాలి

వీపనగండ్ల, న్యూస్‌టుడే : ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు విరివిగా నాటాలని ఎంపీడీవో అఫ్జలుద్దీన్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని చర్చి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫాస్టర్ ఇర్మీయ, అన్నమ్మ, తెరాస నాయకులు ఎత్తం కృష్ణయ్య పాల్గొన్నారు.

కంటివైద్య శిబిరం విజయవంతం

ఎల్లూరు(కొల్లాపూర్ పట్టణం), న్యూస్‌టుడే : మండల పరిధిలోని ఎల్లూరులో బుధవారం బాలవికాస అధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి పరీక్షలు నిర్వహించి 13 మందిని శస్త్రచికిత్సల నిమిత్తం ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి తరలించినట్లు వైద్యులు భాస్కర్, వరలక్ష్మి, వెంకటయ్య, రాజు, శోభ, లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నిమ్మల నర్సింహ, ఎంపీటీసీ సభ్యుడు స్వామి, నాయకులు కృష్ణయ్యగౌడ్, రాణి, సమన్వయకర్తలు విజిత, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీ బహూకరణ

పెంట్లవెల్లి, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు ఎంపీటీసీ సభ్యుడు పల్లె నాగరాజు ఎల్ఈడీ టీవీ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజమన్నార్‌సింగ్, విద్యాకమిటీ ఛైర్మన్ కళ్యాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. మంచాలకట్టలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన సంగనమోని శివయ్య ప్లేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఉసేనయ్య, డబ్బ రాముడు, బోయ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న దృశ్యం

టీకాపై అవగాహన ర్యాలీ



కొల్లాపూర్ పట్టణం : ర్యాలీ ప్రారంభిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు

కొల్లాపూర్ పట్టణం, న్యూస్‌టుడే : ప్రతి చిన్నారికి రుబెల్లా టీకా వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసున్న పిల్లలకు పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం నుంచి ఈ టీకా వేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చంద్రశేఖర్, సబ్ యూనిట్ అధికారి రామ్మోహన్, ఎంపీహెచ్‌వో శ్రీనివాసులు, పర్యవేక్షకులు రమేష్, నూర్జహాన్, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కోడేరు : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యసిబ్బంది, విద్యార్థులు బుధవారం తట్టు, రుబెల్లా టీకాపై కోడేరు, తీగలపల్లితో పాటు వివిధ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. మణిప్రసాద్, వైద్య సిబ్బంది నారాయణ, మల్లేశ్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి : గురువారం నుంచి ప్రారంభమయ్యే రుబెల్లా టీకా వేసే కార్యక్రమం విజయవంతమయ్యేలా వైద్య సిబ్బంది కృషిచేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంకటదాసు అన్నారు. బుధవారం మండల పరిధిలోని వెన్నచర్ల, పెద్దకొత్తపల్లి పీహెచ్‌సీలను ఆయన సందర్శించారు.

పాన్‌గల్ : గురువారం నుంచి ప్రారంభంకానున్న ఎంఆర్ టీకాపై బుధవారం పాన్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో విద్యార్థులచే మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల మీదుగా ర్యాలీ నిర్వహించారు. టీకాతో కలిగే ప్రయోజనాలను ఈ సందర్భంగా సీహెచ్‌వో భాస్కర్ వివరించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం చంద్రశేఖర్, పర్యవేక్షకులు కేశవులు, వైద్యసిబ్బంది రాంచంద్రయ్య, ఏఎన్ఎం, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీపనగండ్ల : మండల కేంద్రంతో పాటు సంగినేనిపల్లి, తూంకుంట, కల్వరాల, గోవర్ధనగిరి తదితర గ్రామాల్లో బుధవారం తట్టు, రుబెల్లా టీకాపై అవగాహన కల్పించేందుకు విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. వీపనగండ్లలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ, ఆశ, పాఠశాలల విద్యార్థులచే ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యుడు డా. శ్రీనివాస్ మాట్లాడుతూ.. గురువారం నుంచి సెప్టెంబర్ 25 వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంగినేనిపల్లిలో ఎంఈవో జంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు గద్వాల కృష్ణ, గోవర్ధనగిరిలో ప్రధానోపాధ్యాయుడు కృష్ణయ్య, ఆరోగ్య సిబ్బంది భారతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పెంట్లవెల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో బుధవారం తట్టు, రుబెల్లా టీకాపై పర్యవేక్షకురాలు మంగమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురువారం నుంచి అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో 9 నెలల నుండి 15 ఏళ్లలోపు పిల్లలకు ఈ టీకా వేస్తారని ఏఎన్ఎం మంజుల తెలిపారు. ఈ ర్యాలీలో ఏఎన్ఎం మంత్రిబాయి, ప్రకాష్, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

కిలిమంజారో పర్వతంపై నల్లమల బిడ్డ



కిలిమంజారో పర్వతంపై త్రివర్ణ పతాకంతో చరణ్

ప్రపంచంలో ఎత్తయిన పర్వతాల్లో ఒకటైన కిలిమంజారోను నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల ప్రాంతంలోని ఉప్పునుంతల మండలం పిరట్వాన్‌పల్లి గ్రామానికి చెందిన పెబ్బేటి చరణ్‌రాజు అధిరోహించాడు. ఈ విద్యార్థి గతంలోనూ పర్వతారోహణ చేశాడు. ఆఫ్రికా ఖండంలోని కిలిమంజారో పర్వతాన్ని ఇటీవల అధిరోహించిన 15 మంది సభ్యుల బృందంలో చరణ్‌రాజు ఒకరు. పర్వతారోహణపై ఉన్న ఆసక్తితో ఇతను భువనగిరిలోని రాక్ క్లైంబింగు స్కూలులో శిక్షణ పొందాడు. హైదరాబాదులోని కేశవ మెమోరియల్ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న చరణ్‌రాజు గతేడాది నవంబరులో డార్జిలింగులోని మౌంట్ రెనాక్ పర్వాతాన్ని అధిరోహించాడు.

– న్యూస్‌టుడే, ఉప్పునుంతల

రైతు కుటుంబం : పిరట్వాన్‌పల్లి గ్రామంలోని పెబ్బేటి విజయలక్ష్మి, నిరంజన్ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. వీరిలో చరణ్ మూడో సంతానం. తల్లిదండ్రులు గ్రామంలో ఉన్న కొద్దిపాటి పొలంలో వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. చరణ్‌రాజు గతంలో ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించలేకపోయినట్లు తల్లిదండ్రులు తెలిపారు. తండ్రి నిరంజన్ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్నారు. తమ కుమారుడు ఆఫ్రికా ఖండంలో పర్వతారోహణ చేయడం చాలా ఆనందంగా ఉందని నిరంజన్ తెలిపారు. ఎత్తయిన పర్వతంపైకి వంద అడుగుల పొడవైన భారత త్రివర్ణ పతాకాన్ని మోసుకువెళ్లి ప్రదర్శించడం ఎంతో గర్వంగా ఉందన్నారు.


తండ్రి నిరంజన్‌తో చరణ్‌రాజు

కర్నూలులో ఆగస్టు 27న వీరశైవ లింగాయత్ వధూవరుల వివాహ పరిచయ వేదిక



వీరశైవ లింగాయత్ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ కర్నూలులో ఆగస్టు 27న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : అవోప సేవ సదన్, బి.ఎస్.ఎన్.ఎల్. క్వార్టర్స్ ఎదురుగా, సుంకేశుల రోడ్, రోజా స్ట్రీట్, కర్నూలు.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.

వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.

ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.

పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి.

ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 17-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, డోర్ నెం. 40/319-1, 1వ అంతస్తు, రాజ్ థియేటర్ ఎదురుగా, రాజ్ విహార్, కర్నూలు. ఫోన్స్ : 8008551140, నెల్లూరు : 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9100058126, కడప : 8008551141, మహబూబ్‌నగర్ : 8008551130.

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి.

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్ శ్రీఘ్రమేవ కల్యాణప్రాప్తిరస్తు

రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

చిన్నారికి స్వైన్ ఫ్లూ లక్షణాలు

అమరచింత, న్యూస్‌టుడే : అమరచింత మండలానికి చెందిన చిన్నారి (6)కి స్వైన్ ఫ్లూ లక్షణాలు ఉన్నట్లు గాంధీ ఆసుపత్రి వైద్యులు చెప్పినట్లు బంధువులు తెలిపారు. వారం రోజుల కిందట జలుబు, జ్వరంతో ఆసుపత్రిలో చేరిన చిన్నారికి నిమోనియాగా గుర్తించి ప్రాథమిక చికిత్సలు చేసినా ఫలితాలు రాకపోవడంతో మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించగా స్వైన్‌ఫ్లూ లక్షణాలు ఉన్నట్లు తెలిపారన్నారు. పది రోజుల కిందట స్వైన్ ఫ్లూ లక్షణాలతో చిన్నారి సోదరి మృతి చెందారు. ఈవిషయంపై స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి.. మంత్రి డా.లక్ష్మారెడ్డితో మాట్లాడి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.


గాయపడి చికిత్స పొందుతున్న జయమ్మ

వెంకటాపూర్‌లో కోతుల దాడి

అయిదుగురికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం

వెంకటాపూర్ (అయిజ), న్యూస్‌టుడే : మండలంలోని వెంకటాపూర్‌లో బుధవారం సాయంత్రం కోతులు దాడి చేసి వీరంగం సృష్టించాయి. బుధవారం సాయంత్రం నాలుగు కాలనీల్లో ఉన్నట్టుండి గ్రామంలో కోతులు ప్రత్యక్షమై మూకుమ్మడిగా దాడి చేయడంతో అయిదుగురు మహిళలకు గాయాలయ్యాయి. ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. ఎవరు కనిపిస్తే వారిని కరిచాయని కాలనీవాసులు భయాందోళనకు గురై ఇళ్ల తలుపులు మూసుకున్నారని గ్రామస్థులు తెలిపారు. సుమారు 200 కోతుల వరకు గ్రామంలో సంచరిస్తున్నాయని కోతుల బెడదతీవ్రంగా ఉందని తమను కోతుల నుంచి కాపాడాలని కోరారు. దాడిలో సోమమ్మ, గోకారమ్మ, మునెమ్మ, లక్ష్మిదేవికి గాయాలు కాగా జయమ్మ చేతిని బలంగా కొరకడంతో నరంకోతకు గురై రక్తస్రావం అయింది. అయిజ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని కర్నూలుకు తరలించాలని ఆసుపత్రి సిబ్బంది సూచించడంతో కర్నూలుకు తరలించారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి నాయినికి లేదు

తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి

కొత్తకోట, న్యూస్‌టుడే : హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని విమర్శించే స్థాయి లేదని తెదేపా రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే దయాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం కొత్తకోటలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలమూరు జిల్లాను నాశనం పట్టించింది చంద్రబాబు నాయుడే అన్న నాయిని మాటల్లో ఎంతమాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. చంద్రబాబు పాలనలోనే జూరాల 20టీఎంసీల సామర్థ్యం పెరిగిందని, కోయిల్‌సాగర్ ఎత్తిపోతలు మొదలెట్టారని ఇలా ఎన్నో పనులు చంద్రబాబు హయాంలోనే ఉమ్మడి రాష్ట్రంలో జరిగాయని వివరించారు. చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి జరిగిందా లేదా అన్నది తుమ్మల నాగేశ్వర్‌రావు, కడియం శ్రీహరి లేదా స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అడిగితే తెలుస్తుందని అన్నారు. తెరాస ప్రభుత్వం జిల్లాలో కొత్త పథకాలు తెస్తే సంతోషమే కానీ అప్పటి ప్రభుత్వాల్ని విమర్శించి మెప్పు పొందేందుకు ఇంకా ప్రయత్నించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం జూరాల నీటిని నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్నారని 18 టీఎంసీల నీటినిల్వ ఉన్న ఉన్నప్పుడే సమాంతర కాలువకు నీటిని విడుదల చేయాల్సి ఉండగా కనీసం వరద లేక పోయినా రైతుల్ని మభ్య పెడుతూ నీటిని విడుదల చేయడం రైతుల్ని నష్టం చేయడమే అన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నాగన్నయాదవ్, శ్రీనివాసులు, భరత్‌భూషణ్, మధుసూధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో మంత్రులు విఫలం

ఆత్మకూరు : ఉమ్మడి జిల్లాల్లో అభివృద్ధి పనులను సాధించడం, సమస్యలను ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకుపోవడం, సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందులను వివరించడంలో మంత్రులు పూర్తిగా విఫలమయ్యారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం ఆత్మకూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మంత్రి పదవులు ఊడతాయని, వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిత్వం దక్కదన్న భయంతో ఉమ్మడి జిల్లా ప్రయోజనాలను పూర్తిగా విస్మరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు మాట్లాడే దమ్మున్న నాయకులు తెరాసలో లేకపోవడం ఉమ్మడి జిల్లాల దురదృష్టకరమన్నారు. ఆత్మకూర్ ఏడీ కార్యాలయాన్ని ఆత్మకూర్‌లోనే కొనసాగించాలని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, మండల నాయకులు అశ్వీన్‌కుమార్, పుట్నాల రమేష్, కట్టెలమండి రాములు తదితరులు పాల్గొన్నారు.

కోయిలసాగర్ నీటిమట్టం 19.2 అడుగులు

కోయిలసాగర్ (దేవరకద్ర గ్రామీణం), న్యూస్‌టుడే : జిల్లాలోని మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టు కోయిలసాగర్ బుధవారం సాయంత్రం నాటికి 19.2 అడుగుల వద్ద నీటినిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు డీఈ రవీందర్ తెలిపారు. ప్రియదర్శిని జూరాల నుంచి ఎత్తిపోతల ద్వారా నీటిసరఫరా కొనసాగుతోందన్నారు. ప్రాజెక్టు మొత్తం 32 అడుగులు ఉండగా ప్రస్తుతం 19.2 అడుగుల వద్ద నీటి నిల్వ ఉందన్నారు. ఇంకా 12.8 అడుగుల నీరు వచ్చి చేరితే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండుతుందన్నారు.

జూరాల నుంచి కోయిలసాగర్‌కు చేరుతున్న నీరు



రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యం : భాజపా


మాట్లాడుతున్న పద్మజారెడ్డి.. చిత్రంలో నామాజీ తదితరులు

సింగారం(నారాయణపేట గ్రామీణం), న్యూస్‌టుడే : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాజపా విజయమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి అన్నారు. బుధవారం పేట మండలం సింగారంలో భాజపా మండల అధ్యక్షుడు సాయిబన్న అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీనియర్ నేత నాగురావు నామాజీ, జిల్లా మాజీ అధ్యక్షుడు రతంగ్‌పాండురెడ్డి, పీఏసీఎస్ ఛైర్మన్ సత్యయాదవ్ హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగుతోందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తెరాస ప్రభుత్వం విస్మరించిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మణెమ్మ, వైస్ ఎంపీపీ రామకృష్ణగౌడ్, పగుడాకుల శ్రీనివాస్, ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షుడు గుండప్ప, ప్రభాకర్‌వర్ధన్, సర్పంచి తిప్పమ్మ, రామకృష్ణ, ఎంపీటీసీ బస్వరాజ్, నాగిరెడ్డి, అశోక్, నర్సింహులు, మండల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉల్లి రైతుకు ఊరట


దేవరకద్ర మార్కెట్‌కు వచ్చిన ఉల్లి

దేవరకద్ర, న్యూస్‌టుడే : ఉల్లిధరలు రెండు వారాలుగా అత్యధికంగా పెరిగాయి. 15 రోజుల కిందటి వరకు క్వింటా ఉల్లి ధర గరిష్ఠంగా రూ.1,000 వరకు కొనసాగింది. ప్రభుత్వ ధర కంటే క్వింటాకు రూ.200 అదనంగా ఉన్నా వినియోగదారులు పోటీ పడి ఉల్లిని కొనుగోలు చేశారు. 15 రోజులుగా మార్కెట్‌లో ఉల్లి దిగుబడులు తగ్గడంతో ఉల్లికి స్థానిక మార్కెట్లలో డిమాండ్ పెరిగి ఒక్కసారిగా రూ. 1000 నుంచి రూ.2600 వరకు పెరిగింది. దీంతో రైతులకు ఊరట కలిగింది. ఇదే అవకాశంగా తీసుకున్న వ్యాపారులు నాణ్యతను బట్టి రూ.35 నుంచి రూ.40 వరకు విక్రయించారు. బుధవారం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌లో క్వింటా ఉల్లికి కనిష్ఠంగా రూ.1340, గరిష్ఠంగా రూ.2450 ధర లభించిందని మార్కెట్ పర్యవేక్షకులు శివరాజు వివరించారు. మార్కెట్‌కు సుమారు 50 క్వింటాళ్ల ఉల్లి మార్కెట్‌కు వచ్చిందన్నారు.

జూరాల నీటి విడుదల నిలిపివేత

ధరూర్, న్యూస్‌టుడే : జూరాల నుంచి ఎత్తిపోతల పథకాలకు చేస్తున్న నీటి విడుదలను అధికారులు నిలిపివేశారు. జలాశయానికి వస్తున్న వరద నీటి ప్రవాహం 2వేల క్యూసెక్కుల వరకే ఉండటం, ఉన్న నీటిని ఎత్తిపోతల పథకాలకు వినియోగించటంతో నీటి నిల్వ వేగంగా తగ్గుతోంది. దీనిపై సాగునీటి శాఖ ఉన్నతాధికారులు బుధవారం సమీక్షించి ఎతిపోతల పథకాలకు నీటి విడుదల నిలిపివేయాలని ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఉదయం నుంచి జూరాల నుంచి నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా-1, భీమా-2 ఎత్తిపోత పథకాలకు నీటి విడుదల నిలిపివేసినట్లు జూరాల అధికారులు తెలిపారు. జూరాల కుడి, ఎడమ కాల్వలకు మాత్రం నీటి విడుదల కొనసాగుతోంది. జూరాలకు నీటి వరద ప్రవాహం పెరిగే వరకు ఎత్తిపోతల పథకాలకు విడుదల ఉండకపోవచ్చని అధికారులు తెలిపారు. 15 రోజులుగా నెట్టెంపాడు నుంచి గుడ్డెందొడ్డి జలాశయంలోకి 0.25 టీఎంసీలు, ర్యాలంపాడు జలాశయంలోకి 0.75 టీఎంసీల మేర నీటిని తోడిపోశారు.

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

నిన్నటిరోజు NECC, హైదరాబాద్ జోన్ 100 కోడిగుడ్ల ఫారంగేటు ధర రూ॥ 355/- చిల్లర ధర రూ॥ 4.15 ఫోన్: 23240329, కల్‌బర్డ్ ధర రూ॥ 62/-per KG, ఫర్‌బర్డ్ ఫోన్: 9000371404.

FINANCIAL SERVICES

4 వీల్లర్ కార్లు, జేసీబీలు, హిటాచీలు, లారీలు, స్కూల్ బస్‌లు వాటిపై పాతవి, కొత్తవి అతి తక్కువ వడ్డీతో ఫైనాన్స్ ఇవ్వబడును (3daysలో) SLV Finance, M.Nagar, Cont: 9440739251, 9177789765.

HEALTH CARE

UNANI

పురుషుల బలహీనతలు లింగము చిన్నదగుట, వంకరఅగుట, శీఘ్రస్ఖలనం వ్యాధులకు చికిత్స చేయబడును. రహతేసహత్ శఫాఖాన్, భూత్పూర్ రోడ్ మ.నగర్: 9948207009.

HEARING AIDS

వినికిడి మిషన్లు, స్పీచ్‌థెరపి మీ వినికిడి శాతానికి తగిన డిజిటల్, ఒరిజినల్ మిషన్లు కంపెనీ ధరలకు లభించును. మహబూబ్‌నగర్, శెట్టి కాంప్లెక్స్ ఎదురుగా ✆ 9676804819.

REAL ESTATE

FLAT FOR SALE

ఆత్మకూర్ మండల్ & విలేజ్ సరస్వతి నగర్ టౌన్‌షిప్ రాఘవేంద్ర రైస్ మిల్ దగ్గర, భార్గవి నగర్ ప్రక్కన రామన్‌పాడురోడ్ DTCP Approved layoutలో ప్లాట్లు అమ్మబడును, 150 yards 2.25 Lakhs నుండి ప్రారంభం. Cont: గోపాల్ యాదవ్, 9248517775.

JOBS

Wanted Experienced Sales/ Collection Executives for a Leading NBFC for 2&3Wheeler in & around BELLARY, Contact: 7993769101/ 7207297354. Mail: hr@padmasai.in

మా కంపెనీలో నిరుద్యోగ స్త్రీ/పు.లకు శిక్షణ & ఉద్యోగ కల్పన. Q: 7th/10th/ ఇంటర్ (P/F). వ: 18-26 సం॥ లోపు. రూం ఫ్రీ. ఫీజు లేదు. బైక్ కలదు. Cell: 9866513665.

అర్జంటుగా కావలెను షంషాబాద్ HYD ఏరియాలలో పనిచేయుటకు క్యాంటిన్ బాయ్స్ హౌస్ కీపర్స్, కార్గో సూ॥వైజర్స్ కావలెను. అర్హత: 10th-డిగ్రీ ఆకర్షణీయమైన జీతం రూం + భోజనం ఫ్రీ నెలకు 19రోజులు డ్యూటీ 96668 77949.

Hydలోని ప్రముఖ లి॥కం॥లకై హెల్పర్స్, ప్యాకర్స్, క్యాటరింగ్ బాయ్స్ అర్జెంటుగా కా॥ జీ: 13-18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. చదువు లేకున్నా జాబ్ సంప్ర: 9515871636

కపిల్‌చిట్స్ హైద్రాబాద్ ప్రై లిమిటెడ్, హైద్రాబాద్‌లో పని చేయుటకు కలెక్షన్ మేనేజర్స్, అసిస్టెంట్స్, అకౌంట్స్ అసిస్టెంట్స్ కావలెను. అనుభవమున్నవారికి ప్రాధాన్యత. ✆ 8498088616 / 9705909598

ఫీజులేదు: Hydలోని ప్రముఖ లిమిటెడ్ కంపనీలకై హెల్పర్స్, ప్యాకింగ్ బాయ్స్ సూ॥వై॥ కా॥ జీ.13-18 వేలు రూం+మీల్స్ ఫ్రీ చదువు లేకున్న స్పాట్‌జాయినింగ్ ✆ 7997193070.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్+ టీం లీడర్స్ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు కావలెను. సాలరీ+ఇన్సెంటివ్స్. (LIC రిటైర్డ్).✆ 8099466994.

పద్మావతి ట్రాక్టర్స్ కల్వకుర్తి షోరూం నందు పనిచేయుటకు మండలాల వారిగా సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత, ఇంటర్వ్యూ తేది 17.08.2017 షోరూం నందు Cell: 9848487161, 9553608340.

TV 24x7 న్యూస్ ఛానల్‌లో పనిచేయుటకు న్యూస్ రిపోర్టర్స్ కావలెను. Q: ఇంటర్, డిగ్రీ జీతం: 18,000 ✆ 9553009758/ 8978315155.

తాండ్రపాపారాయ వెలమ సత్రం శ్రీశైలంలో పనిచేయుటకు అడ్మిన్ ఆఫీసర్ (50 సం॥ పైబడి డిగ్రీ చదివిన) సూపర్‌వైజర్, కంప్యూటర్ నాలెడ్జ్‌గల అకౌంటెంట్ కావలెను. మంచి జీతం + ఉండుటకు వసతి + ఉచిత భోజనం. ఆల్ ఇండియా వెలమ అసోషియేషన్, హిమాయత్‌నగర్. ✆ 9246559119/ 9160672023

Electronics & Computers Lab Assistant Required with B.Sc (Electronics) and good English Cont: 9704065182.

మీజిల్లాలోని కంపెనీలలో పనిచేయుటకు హెల్పర్స్, సూపర్‌వైజర్స్, అసిస్టెంట్స్, మేనేజర్స్ కావలెను. జీతం: 13 నుండి 16 వేలు+ బోనస్ 2 వేలు & రూము+ భోజనం ఫ్రీ. సెల్: 8886418433.

Wanted Lady Doctors MBBS (or) BAMS, BHMS Doctors for Running Nursing home in Kalwakurthy cont: 9640802224.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

ప్రముఖ Ltd. కం॥లో పనిచేయుటకు IT ఆల్‌ట్రేడ్స్, సూపర్‌వైజర్స్, హెల్పర్స్ కావలెను. రూం + భో. ఫ్రీ. జీ॥ 16 వేలు OTతో ఆపైన. Q: 5th - ఆపైన. సంప్ర॥ 9866192534.

MBNR ఆటోమెటిక్ కార్‌వాష్ నందు Clean & Neat శుభ సందర్భంగా 250/- రూ॥లకే కార్ వాష్ చేయబడును. ✆ 8639912267, 9440895433.

Teachers to teach 6th Class to 10th Class E/M All Subjects Cont: Prathibha School, Rajapur. Cell: 9912624424.

జడ్చర్ల నవత ట్రాన్స్‌పోర్ట్సు నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ కావలెను, Cell: 9248017301.

MARKETING / SALES

ప్రముఖ ఫర్టిలైజర్ కంపెనీలో గద్వాల, మహబూబ్‌నగర్ జిల్లాలలోని మండలాలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: 10 Pass. Cont: 83744 48856.

FACULTY / TEACHERS

Wanted Experienced Social & English teachers to Work part time or full time English fluence is must Shresta High School, Srinivasa colony MBNR 8801355144

DRIVERS

కేవలం Rs.30,000 డిపాజిట్ కట్టి UBERలో కారు యజమాని అవ్వండి. వెంటనే 040-39594688 పై కాల్ చేయండి.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సాగునీటి సంఘాలను విస్మరించారు!



ఏడేళ్లుగా ఆయకట్టు సంఘం ఎన్నికకు నోచుకోని మహబూబ్‌నగర్ మండలం జమిస్తాపూర్‌లోని వరదయ్య చెరువు

- ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వాలు
- మంత్రి పోచారం ప్రకటనతో చిగురిస్తున్న ఆశలు

న్యూస్‌టుడే, మహబూబ్‌నగర్ గ్రామీణం

ప్రభుత్వాలు సాగునీటి సంఘాలను విస్మరించాయి. 2010 సంవత్సరం నుంచి ఈ ఎన్నికలు జరగకుండా ఆగాయి. రైతుల భాగస్వామ్యంతో కళకళలాడాల్సిన చెరువు ఆయకట్టు సంఘాలను ప్రభుత్వాలు దాదాపు పక్కనబెట్టాయి. 1997లో అప్పటి తెదేపా ప్రభుత్వం సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసింది. 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికల్లో మార్పులు చేసింది. రొటేషన్ పద్ధతిలో సాగునీటి సంఘాల కార్యవర్గాలు పనిచేసేలా చర్యలు తీసుకుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి 1/3 వంతు టీసీ సభ్యులకు ఎన్నికలు నిర్వహించి రెండేళ్ల పదవీకాలం ముగిసే సభ్యులను మాజీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పద్ధతిలో 2006, 2008 సంవత్సరాల్లో సాగునీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం 2010 జనవరిలో నిర్వహించాల్సిన ఎన్నికలను వాయిదా వేసింది. ఇక అప్పటి నుంచి ఏడేళ్లుగా సాగునీటి సంఘాలు ఎన్నికలకు నోచుకోలేకపోయాయి. 2014లో అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం సైతం రైతు సంఘాల జోలికి వెళ్లలేదు. మిషన్ కాకతీయ పేరుతో చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టినప్పటికీ రైతు సంఘాల జోలికి వెళ్లలేదు. తాజాగా వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి త్వరలో రైతు సంఘాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో రైతు సంఘాలకు వ్యవహారం తెరపైకి వచ్చింది.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో వంద ఎకరాలకు పైబడి ఆయకట్టు కలిగిన చెరువులు 680 ఉన్నాయి. వంద ఎకరాలకు లోబడి ఆయకట్టు కలిగిన చెరువులు 5,819 ఉన్నాయి. మొత్తంగా 6,492 చెరువులు ఉండగా వీటిలో కేవలం నోటిఫైడ్ చెరువుల కింద (వంద ఎకరాల పైబడి ఆయకట్టు కలిగిన చెరువులు) భూములు కలిగిన రైతులను మాత్రమే సమైక్యపరిచి 680 ఆయకట్టు సంఘాలను ఏర్పాటు చేశారు. 680 సంఘాలకు తెదేపా హయాంలో మొత్తంగా ఎన్నికలు నిర్వహించగా 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 680 సంఘాల్లో కేవలం 271 సంఘాలకు మాత్రమే రొటేషన్ పద్ధతిలో రెండు పర్యాయాలు ఎన్నికలు నిర్వహించింది. రాజకీయ వైరుధ్యాలు, కోర్టు వివాదాల కారణంగా మరో 409 సంఘాలకు ఈరోజు వరకు ఎన్నికలే నిర్వహించలేదు. చెరువుల సాగునీటి సంఘాలకు నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించని కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఏటా విడుదలవుతున్న ఆయకట్టు అభివృద్ధి నిధులు పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలున్నాయి. చెరువు ఆయకట్టు సంఘాలకు ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వాల ద్వారా మంజూరయ్యే అభివృద్ధి నిధులను రైతుల భాగస్వామ్యంతో ఖర్చు చేసే అవకాశం ఉంటుంది. ఎన్నికలు నిర్వహించకపోవడంతో చెరువుల పునరుద్ధరణకు, ఇతర పనులకు మంజూరవుతున్న నిధులు టెండర్ల ద్వారా గుత్తేదారులకు అప్పగిస్తున్నారు. ఫలితంగా చెరువు ఆయకట్టు నిధులు ఎక్కడికక్కడ పెద్ద మొత్తంగా అక్రమాలకు గురవుతున్నాయి. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తోంది. ఈ మూడేళ్లలో ఒక్కసారి కూడా రైతు సంఘాల ప్రస్తావన చేయలేదు. తొలిసారిగా వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి ఇటీవల సచివాలయంలో విత్తనోత్పత్తిపై సమీక్ష నిర్వహిస్తూ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో రైతు సంఘాలను ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించడంతో మళ్లీ రైతు సంఘాల మాట తెరపైకి రావడం గమనార్హం.



రైతు సంఘాలు ఉంటేనే ప్రయోజనం : ప్రభుత్వాలు రైతు సంఘాలను నిర్లక్ష్యం చేస్తున్నాయి. రైతు సంఘాలు ఉంటేనే చెరువు, ఆయకట్టు పునరుద్ధరణ, ఇతర అభివృద్ధి పనులు పారదర్శకంగా జరుగుతాయి. రైతు సంఘాలు ఉంటేనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రైతులకు రాయితీలు, వ్యవసాయ పనిముట్లు అందుతాయి. వ్యవసాయశాఖ మంత్రి చేసిన ప్రకటనను ప్రభుత్వం క్షేత్రస్థాయిలో కార్యాచరణలో పెట్టాలి. వెంటనే రైతు సంఘాలు ఏర్పాటు చేయాలి. *- ఎ.మల్లికార్జున్‌రెడ్డి, రైతు, మాజీ సర్పంచి, మాచన్‌పల్లి*



చెరువు మరమ్మతు పనులు రైతు సంఘాలకే ఇవ్వాలి : చెరువు మరమ్మతు పనులు రైతు సంఘాలకే ఇవ్వాలి. గతంలో చెరువుకు ఎలాంటి నిధులు వచ్చినా సంఘాలకు కేటాయించి సంఘాల ద్వారానే పారదర్శకంగా మరమ్మతు పనులు చేయించేవారు. గత పదేళ్లుగా చెరువు ఆయకట్టు సంఘాలను పట్టించుకోవడం లేదు. ఎన్నికలు నిర్వహించకుండా నేరుగా చెరువులకు నిధులు కేటాయిస్తున్నారు. గుత్తేదారులు నాసిరకంగా పనులు చేస్తూ చేతులు దులుపుకొంటున్నారు. ప్రభుత్వం వెంటనే రైతు సంఘాలు ఏర్పాటు చేయాలి. *- బగ్గి బుచ్చన్న, రైతు, మాజీ డైరెక్టర్, కొండారెడ్డిపల్లి*

ఏం.. తమాషాలు చేస్తున్నారా?

జనరల్ ఆస్పత్రి సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం



వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. విభాగాలు పరిశీలిస్తున్న క్రమంలో ప్రసూతి వార్డులోని ఆపరేషన్ థియేటర్‌లో ఒక ఉద్యోగి రూ.100 లంచం తీసుకున్నట్లు కలెక్టర్‌కు బాధితులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన ఆపరేషన్ థియేటర్‌లోకి వెళ్లి అక్కడ పని చేస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమాషాలు చేస్తున్నారా? ఉద్యోగం నుంచి తీసివేస్తాం అని హెచ్చరించారు. నలుగురు సిబ్బంది ఉండగా వారిలో ఎవరు డబ్బులు తీసుకున్నారో తేల్చాలని, వారిపై చర్యలు తీసుకుంటానని అన్నారు. ఇక్కడ పని చేస్తున్న నలుగురు సిబ్బందిని ఇతర విభాగాలకు మార్చాలని సూచించారు. అనంతరం వార్డులు పరిశీలిస్తుండగా కొన్ని మందులు వైద్యులు బయటికి రాసినట్లు రోగులు తెలిపారు. దీనిపై ఆయన పర్యవేక్షకులతో మాట్లాడారు. ఏ రోగిని కూడా మందులు కొనేందుకు బయటికి పంపించవద్దని, అవసరమైతే ఆస్పత్రిలోనే కొనుగోలు చేసి ఇవ్వాలని సూచించారు. సీటీ స్కాన్ కూడా బయటికి రాసిచ్చిన విషయాన్ని మరో రోగి బంధువు కలెక్టర్ దృష్టికి వెళ్లగా ఎవరూ స్కానింగ్‌లు బయటికి రాయొద్దని, 24 గంటలపాటు ఆస్పత్రిలోనే స్కానింగ్‌లు తీయాలని సూచించారు. ఒక్కసారిగా ఆస్పత్రి వైద్యులు, సిబ్బందిపై బాధితులు ఫిర్యాదులు చేయడంతో జనరల్ ఆస్పత్రి అధికారులు సైతం కంగుతిన్నారు. సంబంధిత వైద్యులు, సిబ్బందిపై విచారణ నివేదిక ఇవ్వాలని చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ఆస్పత్రి అధికారులకు తెలిపి వెళ్లిపోయారు.

43 మంది ఎస్‌ఆర్‌లకు శ్రీముఖాలు.. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి కేటాయించిన 43 మంది సీనియర్ రెసిడెంట్‌లకు శ్రీముఖాలు జారీ చేస్తూ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ నిర్ణయం తీసుకున్నారు. బుధవారం వారితో సమావేశం ఏర్పాటు చేసేందుకు జనరల్ ఆస్పత్రికి వెళ్లగా వారు సమావేశానికి హాజరు కాలేదు. దీనితో వారందరికి నోటీసులు జారీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వీరి పనితీరు సరిగ్గా లేదని ఎంసీఐకి లేఖలు పంపించనున్నారు. వారెవరూ గురువారం నుంచి విధులకు హాజరుకాకుండా చూడాలని ఆస్పత్రి పర్యవేక్షకులు డా.రాంకిషన్‌కు ఆదేశాలు జారీ చేశారు.

సిబ్బంది సస్పెన్షన్ : ఆపరేషన్ థియేటర్‌లో డబ్బులు అడిగిన ఘటనపై కలెక్టర్ సీరియస్‌గా స్పందించారు. కాన్పు కోసం వచ్చిన వారి నుంచి రూ.100 తీసుకున్నారనే ఆరోపణలపై ఒక రెగ్యులర్ సిబ్బందిని సస్పెండ్ చేయడంతోపాటు ముగ్గురు పొరుగు సేవల సిబ్బందిని విధుల నుంచి తొలగించారు. ఇక మందులు బయటికి రాసిన ఒక ఔట్ సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందిని సైతం విధుల నుంచి తొలగించారు. మొత్తం వ్యవహారంపై విచారణ చేసి సమగ్ర విచారణ నిర్వహించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు.

తీజ్ సందడి..

గిరిజన సంప్రదాయ పండగ తీజ్ వేడుక. దీన్నే మొలకల పండగ అని కూడా అంటారు. తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ వేడుకలను జరుపుకొంటారు. ఏటా శ్రావణ మాసంలో అట్టహాసంగా నిర్వహిస్తారు. ప్రస్తుతం శ్రావణ మాసం కావడంతో గిరిజన తండాలు తీజ్ వేడుకలతో సందడిగా మారాయి.
- న్యూస్‌టుడే, అచ్చంపేట



మొలకల బుట్టల పందిరి వద్ద గిరిజనులు



తండాలకు తాకిడి

అట్టహాసంగా మొలకల పండుగ

తొమ్మిది రోజుల పాటు వేడుకలు

సందడిగా గిరిజన తండాలు

బంజారాలు నిర్వహించే తీజ్ పండుగకు వారి జీవితంలో పవిత్ర స్థానం ఉంది. మాతృస్వామ్య వ్యవస్థ నుంచి వచ్చిన అలవాట్ల తెగ గిరిజనులది. ఏడుగురు స్త్రీ దేవతలు ఉన్నారు. మేరామ, హింగళ్, తుల్జా, శీతాళ్, తీజ్, మత్రాళ్, సీత్ల దేవతల పేర్ల మీదుగా నిర్వహించే ప్రధానమైన పండుగ ఇది. మేరామ దేవత తండాను రక్షిస్తే.. తీజ్ దేవత పంటలను కాపాడుతుందని వీరి నమ్మకం. సీత్ల దేవత పశు సంపదను వృద్ధి చేస్తుందని, మత్రాళ్ దేవత పిల్లలను వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తుందని విశ్వసిస్తారు.

తీజ్ ప్రాముఖ్యత : బంజారా యువతుల ఆధ్వర్యంలో తీజ్ వేడుకలు జరుగుతాయి. పెళ్లీడుకు వచ్చిన యువతుల నాయకత్వంలో మిగతా బాలికలు భక్తి శ్రద్ధలతో వేడుకలను సంబరంగా జరుపుకొంటారు. తండా నాయకులు, తల్లిదండ్రులు, సోదరులు వారికి సహకరిస్తారు. తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక నిష్ఠతో పూజలు నిర్వహిస్తారు. ఉత్సవాలు ముగిసే వరకు తండాను వదిలి బయటకు వెళ్లకూడదు. చివరి రోజు పూర్తిగా ఉపవాస దీక్షలో ఉంటారు. మిగతా రోజుల్లో కూడా ఆహార నియమాలు పాటిస్తారు. మొలకలు పెంచేందుకు బోరు బావి నుంచి నీటిని తెచ్చేటప్పుడు బిందెను కింద పెట్టకుండా జాగ్రత్త తీసుకుంటారు. తండా నాయకుడు అనుమతి ఇచ్చిన తరువాత యువతులు ఇంటింటికి వెళ్లి సోలెడు(అరకేజీ) బియ్యం సేకరిస్తారు. వాటిని అమ్మగా వచ్చిన సొమ్ముతో వేడుకల నిర్వహణకు అవసరమైన గోధుమలు, ఇతర సామగ్రి కొంటారు. 9 రోజులపాటు వివిధ కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు.



బంజారాల కుల దేవతకు పూజలు చేస్తున్న యువతులు

తొమ్మిది రోజుల వేడుక తీరు ఇదీ..

1 మొదటి రోజు

తీజ్ వేడుకల మొదటి రోజు పెద్దల సమక్షంలో యువతులు పాటలు పాడుతూ గోధుమలను ఒక ఇత్తడి బిందెలో నానబెడతారు. సీత్లా భవానికి ప్రత్యేక పూజలు చేస్తారు. గోధుమలను నానబెట్టడంతో తీజ్ వేడుకలకు శ్రీకారం చుట్టినట్లు అవుతుంది.

2 రెండో రోజు

అటవీ ప్రాంతంలో లభించే దుసేర్ తీగతో మొలకలు పెంచేందుకు బుట్టలు తయారు చేస్తారు. అవి అందుబాటులో లేకపోతే వెదురుతో చేస్తారు. యువతులంతా ఉదయం స్నానం చేసి పుట్ట మట్టిని తెచ్చి, మేకల ఎరువుతో ఈ మట్టిని కలిపి బుట్టల్లో నింపుతారు. కుటుంబ సభ్యులంతా నానబెట్టిన గోధుమలను వాటిలో చల్లుతారు. బుట్టలకు దండియాడి (మేరామ భవాని), సేవాబాయి, తుల్జా భవాని, సీత్లా భవాని దేవతల పేర్లను పెడతారు. గోధుమలను బుట్టల్లో చల్లేటప్పుడు 'తీజ్ బోరా యేరో గీన్' అంటూ సంప్రదాయ పాటను ఆలపిస్తారు. బుట్టలను పందిరిపై ఉంచుతారు. ఈ సందర్భంగా 'బోరడి ఝుస్కేరో' ఆట ఆడతారు. బోరడి అంటే రేగు ముళ్లు, ఝుష్కేరో అంటే గుచ్చడం అని అర్థం. ఇత్తడి బిందెలో నానబెట్టిన శనగలను యువతులు రేగు ముళ్లకు గుచ్చుతారు. వారికి వరసైన యువకులు ముళ్లకు శనగలు గుచ్చకుండా అడ్డుకుంటారు.

3-6 మూడు నుంచి ఆరో రోజు దాకా

మూడో రోజు నుంచి తొమ్మిదో రోజు వరకు రోజుకు మూడు సార్లు యువతులు నీటిని తెచ్చి మొలకలు ఏపుగా పెరగడానికి బుట్టలపై పోస్తారు. మొదటి ఆరు రోజుల పాటు డప్పుల మోతలకు లయబద్ధంగా పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలు చేస్తారు. ప్రతి రోజు సాయంత్రం ఊయల ఊగే కార్యక్రమంలో పాల్గొంటారు. బుట్టలు పెట్టిన పందిరి ముందు హోమ గుండాన్ని తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. గిరిజన దేవతలకు నైవేద్యం పెట్టి మొక్కులు తీర్చుకుంటారు. ఆరో రోజు వరకు ప్రతి రోజు ఇదే పద్ధతి కొనసాగిస్తారు.

7 ఏడో రోజు

ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు ఢమోళి సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ప్రతి ఇంట్లో బియ్యం పిండితో రొట్టెలు చేసి బెల్లం, నెయ్యితో కలిపి ముద్దలు చేస్తారు. ఈ మిశ్రమాన్ని చుర్మో అంటారు. తీజ్ బుట్టలు ఉన్న పందిరి ఆవరణలో నెలకొల్పిన శాఖాహారి అయిన దేవుడు సేవా భయ్యారకు చుర్మోను నైవేద్యంగా సమర్పిస్తారు. అదే రోజు ఇంటి సింహ ద్వారానికి ఎదురుగా జొన్నలతో నింపిన గోనె బస్తాలు వేసి అక్కడ చిన్న కుండలో నీరు పోసి వేప మండలు వేస్తారు. కుండ ముందు జొన్నపిండితో ముగ్గులు వేసి మధ్యలో దీపం వెలిగిస్తారు. వెండితో తయారు చేసిన మేరామ తల్లి విగ్రహం లేదా నాణెం ఉంచి పూజలు చేస్తారు. మాంసాహారి అయిన ఆ తల్లికి మేకపోతును బలి ఇస్తారు. అదే రోజు రాత్రి యువతులు ఇంటింటికి వెళ్లి చుర్మోను సేకరించి వారికి వరుస అయ్యే యువకులకు పూస్తూ నృత్యాలతో సందడి చేస్తారు.

8 ఎనిమిదో రోజు

ఎనిమిదో రోజు సాయంత్రం గణగోర్ వేడుకలను నిర్వహిస్తారు. ఉదయం యువతులు చెరువు వద్దకు వెళ్లి ఒండ్రు మట్టిని తెస్తారు. ఆ మట్టితో ఒక ఆడ, ఒక మగ బొమ్మలు తయారు చేస్తారు. లంబాడి వివాహిత మహిళ ధరించే సంప్రదాయ దుస్తులను ఆడ బొమ్మకు, పురుషుడు ధరించే వస్త్రాలను మగ బొమ్మకు తొడుగుతారు. ఆ రెండు బొమ్మలను మేళ తాళాలతో తీజ్ బుట్టలు ఉన్న పందిరి వరకు ఊరేగింపుగా తీసుకెళతారు. అక్కడ ఆ బొమ్మలకు ఘనంగా వివాహం జరిపిస్తారు. పాయసం వండి నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. గణ అంటే కుల దేవత మేరా మాయాడి అని, గోర్ అంటే సేవాభయ్యా అని గిరిజనులు పిలుస్తుంటారు. వారిద్దరికి జరిగే పెళ్లి వేడుకనే గణగోర్‌గా పేర్కొంటారు.

9 తొమ్మిదో రోజు

వేడుకల్లో చివరిదైన తొమ్మిదో రోజును తీజ్ తోడేరో దాడో అని పిలుస్తారు. ఆ రోజు యువతులు తండాలోని అన్ని ఇళ్లకు వెళ్లి అందరిని ఆహ్వానిస్తారు. ఆ తరువాత పందిరిపై ఉన్న మొలకల బుట్టలను కిందకు దించుతారు. వారి కుల దేవతను పూజిస్తూ బుట్టల్లోని మొలకలను తుంచి అక్కడ మగ వారిని వరుసలో కూర్చోబెట్టి వారి తలపాగల్లో మొలకలు పెట్టి ఆశీస్సులు పొందుతారు. జొన్నరొట్టెలు, గుగ్గిళ్లు తయారు చేసి డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ నిమజ్జనోత్సవానికి ఊరేగింపుగా తరలి వెళతారు. సమీపంలోని చెరువులో మొలకల బుట్టలను నిమజ్జనం చేస్తారు. ఈ వేడుకను తీజ్ ఎరాయేరో అని పిలుస్తారు. దీన్నే లంబాడీల బతుకమ్మగా పేర్కొంటారు.

గిరిజన యువతుల ఆవేదన..



తీజ్ నిమజ్జనం సందర్భంగా యువతులు తీవ్ర ఆవేదనకు లోనవుతారు. చెరువు సమీపిస్తున్న కొద్దీ వారు కన్నీటి పర్యంతమవుతారు. ప్రాణం కన్నా మిన్నగా తొమ్మిది రోజుల పాటు పెంచిన మొలకలను పెద్దల ఒత్తిడితో చెరువు నీటిలో వదులుతారు. సోదరులు వారికి కానుకలు సమర్పించి ఓదారుస్తారు. నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక ఆట పాటలతో సందడి చేస్తారు. దేవీ నవరాత్రి ఉత్సవాలను పోలిన విధంగా తీజ్ వేడుకలు జరుపుకొంటాం.

- గోపాల్‌నాయక్, గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు

పురాణాల్లోనూ ఈ పండగకు చోటు..



పురాణాల్లో పేర్కొన్న కథల ప్రకారం శివపార్వతుల ప్రేమకు గుర్తుగా జరుపుకునేదే తీజ్ పండుగ. శివుడిని ప్రసన్నం చేసుకోవటానికి పార్వతి సుదీర్ఘ కాలం పాటు ఉపవాస దీక్షలు చేశారు. శివుడు ఆమెను పెళ్లి చేసుకుంటానని మాట ఇచ్చిన తరవాతే పార్వతి దీక్షను విరమించారు. దీక్షతో లక్ష్యాన్ని సాధించుకోవడంతోనే పార్వతిని భవానిగా కొలుస్తున్నాం. ఈ మాతకు పూజలు చేయటాన్నే తీజ్ పండుగగా జరుపుకొంటున్నాం. యువతులు ఉపవాస దీక్షలతో పాటు జాగరణ చేస్తారు. ప్రతి రోజు ఊయల ఏర్పాటు చేసుకొని ఉత్సాహంగా ఊగుతారు. సంప్రదాయ నృత్యాలతో ఆనందంగా గడుపుతారు. ఈ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తే కోరిన కోరికలు ఫలిస్తాయని నమ్ముతాం.

- జైపాల్‌నాయక్, గిరిజన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి, అచ్చంపేట



పచ్చగా కళకళలాడుతున్న మొక్కజొన్న

కరవు పలాయనం

సాగునీటి ఇబ్బందులను జయించిన అన్నదాతలు

వాగులో వృథా నీటికి అడ్డుకట్ట

శాశ్వతంగా తీరిన సమస్య

చెంతనే గలగల పారే కృష్ణానది. తీరాన మాత్రం సాగునీటికి దైన్యం. వర్షాలు పడితే పంటలు.. లేదంటే కరవే. బావులు తవ్వుకున్నా నీటి తేమ లేదు. 300 అడుగులు బోరు వేయించినా జలం జాడ లేదు. ఏటా వెంటాడుతున్న కరవు.. సాగునీటి ఇబ్బందులు రైతులను ఆలోచింపజేశాయి. వృథా నీటికి అడ్డుకట్ట వేసి సాగునీటి సమస్యను శాశ్వతంగా అధిగమించారు. నాగర్‌కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలంలోని సోమశిల గ్రామ రైతుల విజయం ఇది. సంఘటితమై కరవును తరిమిన వైనమిది.

– న్యూస్‌టుడే, సోమశిల(కొల్లాపూరు)

నల్లమల అటవీ పరిధిలో ఉన్న సోమశిల గ్రామం కృష్ణానది ఒడ్డున ఉంది. సప్తనదుల సంగమంగా నది పారుతున్నా సాగునీటికి ఇబ్బందులే. అటవీ ప్రాంతంలోని చెన్నంపల్లి శివారులో వారి పొలాలు ఉన్నాయి. వర్షాల్లేక పంటలు చేతికి రావడం లేదు. పక్కనే నది ఉందికదా బావులు తవ్వుకొందామని ప్రయత్నించినా నీళ్లు పడలేదు. వందల అడుగులు బోర్లు వేసినా నీటి జాడ లేక రైతులు అప్పుల పాలయ్యారు. దీంతో రామాపురం వాగు నుంచి వృథాగా పారుతూ కృష్ణానదిలో కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని సంఘటితమయ్యారు.

రైతుల ఆలోచనతో... : సోమశిలకు చెందిన రైతుల పొలాలు శ్రీశైలం ప్రాజెక్టులో ముంపునకు గురయ్యాయి. చెన్నంపల్లి శివారులో ఉన్న రైతుల పొలాలు మాత్రమే మిగిలాయి. ఉన్న పొలాల్లో పంటలు పండించుకొందామన్నా ఎలాంటి నీటి వనరులేక దశాబ్దాలుగా ఇబ్బందులు పడ్డారు. సమస్య పరిష్కారం కావాలంటే ఆ వాగే ఆధారమని రైతులు భావించారు. వాగుకు అడ్డకట్ట వేసి, నీటిని నిల్వచేసుకొన్నారు. అక్కడి నుంచి మోటార్లు పెట్టి సుమారు మూడు కిలోమీటర్ల మేర పొలాల వరకు పైప్ లైన్ ఏర్పాటు చేసుకొన్నారు. ఒక రైతు పొలంలో బావి తవ్వుకొని.. అక్కడి నుంచి పొలాలకు నీరు పారించుకొంటున్నారు. సుమారు ఆ నీటితో 100 ఎకరాల్లో ఏటా రెండు పంటలు పండుతున్నాయి.

వరుస కరవులోనూ సస్యశ్యామలమే.. : ఉమ్మడి జిల్లాలో మూడేళ్లు కరవు వెంటాడింది. ఈ ఖరీఫ్‌లో కూడా వర్షాల్లేక పంటలు ఎండిపోయి నాలుగు జిల్లాల్లోనూ రైతులు కరవును చవిచూస్తున్నారు. సోమశిల రైతులు మాత్రం రామాపురం వాగుకు అడ్డుకట్ట వేసుకొని ఆ నీటిని సద్వినియోగం చేసుకొంటూ ప్రస్తుత ఖరీఫ్‌లో కూడా తమ పంటలు సస్యశామలం చేసుకొన్నారు. కంది, మొక్కజొన్న, వేరుశనగ, కొర్ర, జొన్న పంటలు సాగు చేసుకున్నారు. ఉద్యాన పంటలు బొప్పాయి, మామిడి తోటలు పెట్టుకొన్నారు. నీళ్లున్నాయి కదాఅని వాగు నీటిని ఇష్టానుసారంగా వృథా చేయకుండా.. రూ. లక్షలు ఖర్చుపెట్టి తుంపర పరికరాలతోనే పొలాలకు నీళ్లు పెట్టుకొంటున్నారు. కేఎల్ఐలోని సింగోటం జలాశయం నీళ్లు రామాపురం వాగులోకి ప్రవహించడంతో ప్రస్తుతం సాగునీటి సమస్య లేదని రైతులు నాగిరెడ్డి, గోపాల్, కేతూరి నారాయణ, బాల్‌రెడ్డి తదితరులు చెబుతున్నారు. రైతులంతా సంఘటితం కావడంతోనే సమస్య పరిష్కరించుకోగలమని చెబుతున్నారు. రామాపురం వాగు నుంచి చెన్నంపల్లి, సోమశిల శివారుకు ప్రత్యేకంగా కాల్వ నిర్మాణం చేస్తే వేల ఎకరాలకు సాగునీటి సమస్య తీరుతుందంటున్నారు. మంత్రి జూపల్లి దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.



పొలంలో బావి తవ్వుకొని నీళ్లు నిల్వ చేసుకున్న రైతులు

ఇబ్బందులు తీరాయి...



గతంలో బోర్లు వేసి చాలా నష్టపోయాం. ఆర్థికంగా ఇబ్బందులు పడ్డాం. రామాపురం వాగు నుంచి నీళ్లను తెచ్చుకోవడంతో శాశ్వతంగా ఇబ్బందులు తీరిపోయాయి. నేను 12 ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నా. వాగునీళ్లు ఉంటే వర్షాలు కురవకున్నా సాగునీటి ఇబ్బందులు ఉండవు. ప్రత్యేకంగా కాల్వ నిర్మాణం చేస్తే వందలాది రైతులకు ప్రయోజనం కలుగుతుంది.

- కేతూరి రామకృష్ణ, సోమశిల



నరేందర్‌రెడ్డి సాగు చేసిన పసుపు, అల్లం పంటలు

విచ్చలవిడి రసాయనిక ఎరువుల వాడకంతో ఇటు రైతుకు వ్యవసాయ పెట్టుబడి భారం పెరుగుతోంది.. అటు పంట ఉత్పత్తులపై రసాయనిక ప్రభావం ఉండటంతో నాణ్యత కోల్పోయి ఆదాయం తగ్గుతుంది. ఆ పంట ఉత్పత్తులు వాడిన ప్రజల ఆరోగ్యం సైతం దెబ్బతింటోంది. ప్రకృతి వ్యవసాయమే వీటన్నింటికీ పరిష్కారమని చెబుతున్నారు నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన రైతు మడ్డు నరేందర్‌రెడ్డి. పంటలకు చీడపీడల నివారణ కోసం అప్పులు చేసి మందులు కొట్టి.. రుణభారం పెరిగి అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సేంద్రియ ఎరువులు వాడటం ద్వారా పెట్టుబడి ఖర్చు పెద్దగా ఉండదని, అప్పులు చేయాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

– న్యూస్‌టుడే, ఉప్పునుంతల

ప్రకృతి సేద్యం..

దిగుబడులకు ఊతం

తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం

ఆదర్శంగా నిలుస్తున్న రైతు నరేందర్‌రెడ్డి

సొంతంగా ఎరువుల దుకాణం ఉన్నా.. ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన రైతు, సింగిల్‌విండో ఛైర్మన్ మడ్డు నరేందర్‌రెడ్డికి మహబూబ్‌నగర్‌లో ఎరువులు, క్రిమి సంహారక మందుల దుకాణం ఉంది. గతంలో విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు వాడి బాగా నష్టపోయారు. పంట దిగుబడులు అంతంత మాత్రంగానే ఉండటంతో ఆదాయం లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఏడాది కిందట ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టారు. మొదటి సంవత్సరమే మంచి ఫలితాలు రావడంతో ఉత్సాహంగా ముందుకు సాగుతున్నారు. తనకున్న 15 ఎకరాల పొలంలో ఆయిదెకరాల్లో మొత్తం సేంద్రియ ఎరువులతోనే వ్యవసాయం చేస్తున్నారు.

కూరగాయలతో ఆరంభించి..

గతేడాది నరేందర్‌రెడ్డి ప్రకృతి వ్యవసాయంతో కూరగాయలు పెట్టారు. క్యాబేజి, కాలిఫ్లవర్, బీట్‌రూట్, ముల్లంగి, క్యారెట్, వంకాయ, దోస, మిర్చితో పాటు వరి పంటను సాగు చేశారు. కూరగాయలు మంచి దిగుబడి వచ్చాయి. నాణ్యతగా ఉండటంతో మార్కెట్‌లోనూ మంచి ధర వచ్చింది. ఆయా పంటలకు విత్తనశుద్ధి మొదలుకొని చీడపీడల నివారణ వరకు గోమూత్రం, ఆవు పేడతో తయారు చేసిన సేంద్రియ ఎరువులను పిచికారి చేశారు.



మందులు నిల్వ చేసిన ల్యాబ్

ఈ ఏడాది అల్లం, పసుపు పంటలు..

ఈ ఏడాది కూరగాయల పంటలతో పాటు కొత్తగా అల్లం, పసుపు పంటలను సాగు చేశారు. అంతర పంటగా పెసర వేశారు. ఈ ప్రాంతంలో పసుపు పంట ఎవరూ వేయకపోయినా.. దీన్ని సైతం సేంద్రియ ఎరువులతో పండించాలని ప్రయోగాత్మకంగా సాగుచేస్తున్నారు.

ఇల్లే ప్రయోగశాల..

నరేందర్‌రెడ్డి పొలంలో నిర్మించుకొన్న తన ఇంటిలో ఓ గదిని ప్రయోగశాలగా మార్చేశారు. జీవామృతాలతో పాటు విత్తనశుద్ధి మందులను సైతం ఇక్కడే తయారు చేసి భద్రపరుస్తున్నారు. . ఈ ఏడాది కొత్తగా బ్యాక్టీరియా, ఫంగస్‌లు రాకుండా మందులను స్వయంగా తయారు చేసుకుంటున్నారు. వీటికి తగిన శిక్షణ కూడా పొందారు. పత్రికల్లో శాస్త్రవేత్త పాలేకర్ సేంద్రియ వ్యవసాయం గురించి పత్రికల్లో వచ్చిన కథనాలతో ఈయన స్ఫూర్తి పొందారు. అందరు రైతులను దీనివైపు మరల్చాలని తాను సింగిల్‌విండో ఛైర్మన్ కావడంతో.. కార్యాలయ భవనంలో పాలేకర్ వ్యవసాయ ప్రతినిధులతో రెండు, మూడు సార్లు రైతులకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయించారు. దాన్ని ఎవరూ ఆచరించకపోయినా ఆయన మాత్రం అమలు చేసి ఫలితాలు సాధిస్తున్నారు.



సేంద్రియ ఎరువులతో పండించిన బీట్‌రూట్, ముల్లంగి చూపుతున్న నరేందర్‌రెడ్డి

శిల్పిగా, చిత్రకారుడిగా, సంగీతకారుడిగా, వక్తగా, వ్యాఖ్యాతగా, గాయకుడిగా, సాహిత్యంలోనూ ప్రతిభాపాటవాలను ప్రదర్శించి ప్రశంసలందుకుంటున్నారు వనపర్తికి చెందిన బైరోజు శ్యాంసుందర్. చిన్ననాటి నుంచే శిల్పాలు చెక్కడంపై ఆసక్తిని పెంచుకొని ముందుకు సాగుతున్నారు. వృత్తి రీత్యా తెలుగుభాషా పండితుడిగా పనిచేస్తున్న శ్యాంసుందర్.. తెలుగులో విశ్వకర్మ సంబంధిత పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టా సంపాదించారు. సాహితీవేత్తగా పలు కవితలు, గేయాలూ రచించారు. పాటలు పాడటంలోనూ అభిరుచి ఉన్న ఆయన విద్యార్థి దశలోనే పలు పాటల్లో బహుమతులు అందుకున్నారు.

– న్యూస్‌టుడే, వనపర్తి గ్రామీణం

కళా పిపాసి

● వివిధ రంగాల్లో ప్రతిభ

● తెలుగుభాషకు సేవలందిస్తున్న శ్యాంసుందర్



ప్రస్థానమిలా..

వీపనగండ్ల మండలం కేంద్రానికి చెంది బైరోజు వేదవతి, దామోదరాచార్యస్థపతి కుమారుడు బైరోజు శ్యాంసుందర్. ఉమ్మడి జిల్లాలోనే కృష్ణానది తీరం వెంట ఉన్న పలు ఆలయాల నిర్మాణానికి దక్షిణాది నుంచి వచ్చిన శిల్పులలో బైరోజు వంశీయులు ఒకరు. మహబూబ్‌నగర్, కర్నూలు జిల్లాల్లోని 84 ఆలయాల దేవతా రథాలను తయారు చేశారు. ఈ నేపథ్యంలోనే శ్యాంసుందర్ తండ్రి ఆధ్వర్యంలో సుమారు వంద దేవాలయాలకు 500 దేవతామూర్తులను శిలలపై మలిచారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని శిల్పిగా 14 ఏళ్లలోనే నల్లగ్రానైట్ రాతితో శిల్పాలను చెక్కడం ప్రారంభించారు. ఇప్పటికీ శిల్పకళా ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతోపాటు హైదరాబాదు, నల్గొండ, ఆదిలాబాద్, కర్నూలు జిల్లాల్లో ఆయన తయారు చేసిన దేవతాప్రతిమలు పూజలందుకుంటున్నాయి. ఈయన శిల్పిగా రాణిస్తుండటంపై త్రిదండి చినజీయర్‌స్వామి, విద్యానృసింహ భారతి వంటి ప్రముఖుల చేత ప్రశంసలందుకున్నారు.

ఇదీ ప్రతిభ..



తెలుగు విశ్వవిద్యాలయ ఉప కులపతి సత్యనారాయణ నుంచి ప్రశంసలందుకుంటున్న దృశ్యం

చిత్రకారుడిగా పలు రేఖాచిత్రాలు గీస్తూ విద్యార్థులకు పాఠ్యాంశ బోధనకు ఉపయోగించడం ఆయనకు అభిరుచి. 15 ఏళ్లుగా హైదరాబాదు ఆకాశవాణి కేంద్రం, దూరదర్శన్, పలు ప్రైవేట్ టీవీ చానళ్లలో జానపదగీతాలను ఆలపిస్తూ ఆకట్టుకుంటున్నారు.

● సాహితీవేత్తగా డాక్టర్ శ్యాంసుందర్ రాసిన కవితలు, గేయాలు, పలు దినపత్రికల్లో ప్రచురితమయ్యాయి. పలు సందర్భాల్లో నిర్వహించిన చర్చావేదికల్లో పాల్గొని ప్రతిభను చాటారు.

● 2006లో ప్రభుత్వం చేపట్టిన జాతీయ కళాపత్ర రాతప్రతుల సర్వేలో పాల్గొని అరుదైన వాటిని సేకరించారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా మండల, జిల్లాస్థాయిలో నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. నేతలు జూపల్లికృష్ణారావు, దేవేందర్‌గౌడు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, చిన్నారెడ్డి, వంశీచంద్‌రెడ్డి, దేశపతి శ్రీనివాస్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి, జస్టిస్ వి.చంద్రకుమార్, అప్పటి కలెక్టర్లు జగదీశ్వర్, గిరిజాశంకర్, శ్రీదేవి, వనపర్తి జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి, తెలుగు విశ్వవిద్యాలయాల ఉపకులపతి సత్యనారాయణ నుంచి ప్రశంసలు అందుకున్నారు.

హాయ్! బుజ్జీ!!




మన జీవిత లక్ష్యం
ఆనందం కాదు, దానికి
తగిన అర్హత సంపాదించు
కోవడం
– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చుట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా ఇవి 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

కథ

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపాయల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.

నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎండ రివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

– గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

– జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి

భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!



– అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

– ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక
చిరుత ఉరక

– ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఏది భిన్నం?



ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

జవాబులు: **చిలిపి ప్రశ్న:** కలగన్నప్పుడు! **ఏది భిన్నం:** C **జతపరచండి:** 1.సి 2.డి 3.బి 4.ఎ **ఎవరు నేను:** Problem



లంకాల చెరువులో ముంపునకు గురైన పట్టా భూములు

భూమి పాయె.. భుక్తీ కరవాయె

చెరువు నీటిలో మునిగిన పట్టా భూములు • అవస్థలు పడుతున్న అన్నదాతలు

న్యూస్‌టుడే, నర్వ

వారంతా సన్న, చిన్నకారు రైతులు.. ఏళ్ల క్రితం భూములు కొనుగోలు చేసుకున్నారు. ఏటా వానాకాలంలో వర్షాధార పంటలను సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రెండేళ్లుగా సంగంబండ, కోయిల్‌సాగర్ రిజర్వాయర్ల ప్రధాన కాలువల నుంచి చెరువులను పూర్తి స్థాయిలో నింపుతున్న నేపథ్యంలో చెరువు శిఖం భూములే కాకుండా పట్టా భూములు సైతం ముంపునకు గురవుతున్నాయి. దీంతో సొంత భూములన్నీ ముంపునకు గురవుతున్న తరుణంలో రైతులకు జీవనోపాధి కరవైంది. నర్వ, లంకాల గ్రామాల్లోని మూడు చెరువుల కింద దాదాపు 130 ఎకరాల పట్టా భూములు చెరువు ముంపులో కలిసిపోయాయి. పరిహారం కోసం పంపిన ప్రతిపాదనలు రెండేళ్లుగా ఎదురుచూపులుగానే మిగిలిపోయాయి.

మండలంలోని నర్వ పెద్దచెరువుకు సంగంబండ ప్రధాన కాలువల ద్వారా రెండేళ్లుగా సాగునీటిని మళ్లిస్తున్నారు. ఈ చెరువు నీటినిల్వ విస్తీర్ణం మొత్తం 259.22 ఎకరాల్లో నిల్వ వరకు నీళ్లు ఆవుతున్నారు. దీంట్లో పెద్దచెరువు శిఖం విస్తీర్ణం 149.33 ఎకరాలుగా ఉంది. నీటి నిల్వలు అలుగుపారే వరకు నింపుతున్న పరిస్థితుల్లో చాలా మంది రైతుల పట్టా భూములు 109.29 ఎకరాలు నీటినిల్వల్లో ముంపునకు గురవుతోంది. లంకాల గ్రామంలోని రెడ్డిచెరువు, రాంపూర్ చెరువులకు రెండేళ్లుగా పూర్తిస్థాయిలో కోయిల్‌సాగర్ ప్రధాన కాలువ ద్వారా చెరువులు నిండుతున్నాయి. లంకాల గ్రామ రెడ్డిచెరువు సర్వేనంబర్లు 380 నుంచి 394 వరకు మొత్తం 113.03 ఎకరాల్లో నీటినిల్వలు ఆవుతున్నారు. వీటిలో పట్టారైతులకు సంబంధించిన 26 ఎకరాల 36 గుంటల భూమి చెరువునీటిలో మునిగిపోతుంది. రాంపూర్ గ్రామంలోని చెరువుకు కోయిల్‌సాగర్ కాలువ నుంచే ఏటా నిండుతోంది. సర్వేనంబర్ 81లో మొత్తం 62.11 ఎకరాలు ఉండగా, ఇందులో 45.29 ఎకరాలు చెరువు ప్రభుత్వ శిఖం భూమి ఉంది. కొంత మంది రైతులకు సంబంధించి 16.22 ఎకరాలు చెరువునీటిలో మునిగిపోయింది.

ఎకరా రూ.3 లక్షల పైమాటే.. : నర్వ మండలంలో ప్రస్తుతం కోయిల్‌సాగర్, సంగంబండ, భూత్పూరు రిజర్వాయర్లతో పాటు బెక్కెరపల్లి, నాగిరెడ్డిపల్లి ఎత్తిపోతల పథకాల ద్వారా సాగునీరు అందిస్తున్నారు. మూడేళ్లుగా భూముల ధరలు ఆకాశానంటుతున్నాయి. కనిష్ఠంగా ఎకరాకు రూ.3 లక్షలకు పైబడి రైతులు క్రయవిక్రయాలు జరుపుతున్నారు. నర్వ, లంకాల, రాంపూర్ గ్రామాల చెరువుల కింద ముంపునకు గురైన పట్టా భూముల విలువ సుమారుగా రూ.5 కోట్లకు పైగా ఉంటుంది. దీంతో పాటు రెండేళ్లుగా పట్టా భూములన్నీ చెరువు నీటిలో మునిగిపోతున్న పరిస్థితుల్లో రైతులకు భూముల్లేక జీవనోపాధికి భుక్తి కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు పరిహారం ఇవ్వాలని ఏడాది కిందట రెవెన్యూ అధికారులు ముంపు భూములను సర్వే చేశారు. రెండు సార్లు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతులు సమర్పించారు. ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

15 ఎకరాలు ముంపునకు..



మా కుటుంబంలోని నలుగురి కుటుంబ సభ్యులపై ఉన్న 15 ఎకరాల భూమి మొత్తం నర్వ పెద్ద చెరువు నీటిలో ముంపునకు గురైంది. కొన్నేళ్ల కిందట కుటుంబికులు ఎకరాకు రూ.3 లక్షలు వ్యయం చేసి భూములు కొన్నారు. గ్రామ ప్రయోజనం కోసం చెరువు నింపుతున్న కార్యక్రమం బాగానే ఉన్నా, భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇవ్వాలి. సర్వేచేసి ఏడాదైన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.

- వెంకట్రామిరెడ్డి, నర్వ

ప్రతిపాదన పంపించాం..



కోయిలసాగర్, సంగంబండ రిజర్వాయర్ల కాలువల ద్వారా చెరువులను నింపుతున్న క్రమంలో ముంపునకు గురైన పట్టా రైతుల భూములను సర్వే చేసి ఉన్నతాధికారులకు ప్రతిపాదన చేశాం. ఇప్పటి వరకు రైతుల పరిహారానికి సంబంధించి ఎలాంటి ఆదేశాలు రాలేదు. ప్రస్తుతం ఆ నివేదిక విషయంపై ఉన్నతాధికారులతో మాట్లాడుతా. ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వస్తే రైతులకు న్యాయం చేస్తాం.

- జయసుధ, తహసీల్దారు, నర్వ

సత్యసాయి పథకానికి రూ.2.50 కోట్ల బకాయి

నారాయణపేట, న్యూస్‌టుడే : నారాయణపేట పురపాలిక ప్రజల గొంతు తడపడానికి సత్యసాయి తాగునీటి పథకం నీరే ప్రధానం. కాని ఆ పథకానికి నారాయణపేట పురపాలిక రూ.2.50 కోట్లు బకాయి పడింది. ఈ క్రమంలో పథకం కింద పని చేసే ఉద్యోగుల జీతభత్యాలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు రాకపోవడంతో ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారులు బకాయి వసూళ్లకు సిద్ధమయ్యారు. సత్యసాయి తాగునీటి పథకాన్ని 2005లో ప్రారంభించారు. దీనిని ఎల్అండ్‌టీ సంస్థ పర్యవేక్షిస్తోంది. ఈ పథకం ద్వారా మక్తల్, మాగనూరు, ఊట్కూరు మండలాలకు చెందిన 55 గ్రామాలతో పాటు నర్వ మండలంలోని మరో 16 గ్రామాలు, నారాయణపేట మండలంలోని పదిహేను గ్రామాలు, నారాయణపేట పట్టణానికి తాగునీటి సరఫరా జరుగుతోంది. దీంతో ఆ పథకానికి ఏటా చెల్లించాల్సిన నీటిపన్ను బకాయిలను స్థానిక పురపాలిక చెల్లించకపోవడంతో 2005 నుంచి బకాయిలు కొండలా పెరిగిపోయాయి. ఆడపాదడపా ఎల్అండ్‌టీ అధికారులు నీటి సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిస్తే రూ. 5 లక్షలు, రూ.10 లక్షలు పురపాలిక చెల్లిస్తూ వస్తోంది. కాని గతం నుంచి పేరుకుపోయిన బకాయి మాత్రం ఇప్పుడు రూ. 2.50 కోట్లకు చేరింది. ఇదే పరిస్థితి కొనసాగితే ఆ పథకం కింద పనిచేసే ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు చెల్లించలేని పరిస్థితి దాపురిస్తుందని ఎల్అండ్‌టీ అధికారులు పేర్కొంటున్నారు.



మక్తల్‌లోని పారేవుల వద్ద పేటకు తాగునీటిని అందించే సత్యసాయి తాగునీటి పథకం సంపు

ఉప కలెక్టర్‌ను కలిసిన ఎల్అండ్‌టీ ఇంజినీర్.. : నారాయణపేట పురపాలిక బకాయి పడ్డ రూ.2.50 కోట్ల బకాయిలను చెల్లించేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం స్థానిక ఉప కలెక్టర్ కృష్ణఆదిత్యను ఎల్అండ్‌టీ ఇంజినీర్ హరివజగన్ కలిసి కోరారు.

వ్యక్తి దారుణహత్య

కొత్తూర్(మిడ్జిల్), న్యూస్‌టుడే : పని కోసం రాత్రి పొలానికి వెళ్లిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతదేహంగా లభ్యమైన సంఘటన మిడ్జిల్ మండలం కొత్తూర్‌లో చోటు చేసుకుంది. ఎస్ఐ సైదులు కథనం ప్రకారం.. కొత్తూర్ గ్రామానికి చెందిన ఆంజనేయులు సోమవారం రాత్రి పని కోసం పొలానికి వెళ్లాడు. ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అదృశ్యంపై ఠాణాలో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. పోలీసులు చేపడుతుండగా బుధవారం గ్రామశివారులో దుందుభి వాగులో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందన్న సమాచారం అందింది. ఎస్ఐ సైదులు, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి ఆంజనేయులుగా గుర్తించారు. దారుణంగా హత్య చేసి వాగులోని చెట్లపొదల్లో పడేయటం కుటుంబ సభ్యులు, గ్రామస్థులను ఆందోళనకు గురిచేసింది. మృతదేహం ఉన్న దుందుభి వాగు ప్రాంతం నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం పాపకల్ గ్రామశివారు పరిధిలోకి వస్తుండటంతో అక్కడి పోలీసు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలాన్ని జడ్చర్ల సీఐ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపడతామని ఎస్ఐ తెలిపారు. ఆంజనేయులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏడాది కింద ఆయన పెద్ద కుమారుడు శివ పాము కాటుకు గురై మృతిచెందాడు. ఈ విషాదం మరవక ముందే తండ్రి మృతి చెందటం మండలంలో చర్చనీయాంశంగా మారింది. భూవివాదం కూడా ఉన్నందున ఈ కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ సైదులు.. ఆంజనేయులు (పాతచిత్రం)

బాల్యవివాహాల అడ్డగింత

ధన్వాడ, న్యూస్‌టుడే : ధన్వాడ పోలీసులు బుధవారం ఓ బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ధన్వాడ మండలంలో 16 ఏళ్ల బాలికకు అదే మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడితో పెళ్లి జరిపించాలని కుటుంబికులు నిర్ణయించారు. పెళ్లికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ విషయం స్థానిక పోలీసుల దృష్టికి వెళ్లింది. విచారణ చేసిన పోలీసులు నిజమేనని తేలడంతో పెళ్లిని నిలిపేశారు. కుటుంబికులను స్థానిక ఉప తహశీల్దారు రాధారామణారావు ఎదుట హాజరు పర్చి కౌన్సెలింగ్ ఇప్పించారు. బాలికను స్టేట్‌హోంకు తరలించినట్లు ఎస్ఐ జానకిరాంరెడ్డి తెలిపారు.

అమరచింత మండలంలో..

అమరచింత : బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎస్ఐ సత్యనారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఓ గ్రామంలో బాల్యవివాహం చేస్తున్నారని అంగన్‌వాడీ టీచర్లు మంజుల, చెన్నమ్మ సమాచారం మేరకు పోలీసులు వెళ్లి అడ్డుకున్నారు. ఎస్ఐ తిరుపతి బాలిక కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. 18 ఏళ్లు పూర్తి అయిన అమ్మాయికే వివాహం చేయాలని చట్టం ఉందన్నారు. కుమార్తె తొమ్మిదో తరగతి చదువుతోందని, చదువుకు స్వస్తి పలికి వివాహం చేయడం చట్టవిరుద్ధం అన్నారు. నాలుగేళ్ల వరకు అమ్మాయికి వివాహం చేయద్దని చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచి అంజన్న, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనువాసులు గౌడ్, హరితహారం మండల నోడల్ అధికారి ప్రకాష్, వెంకటేష్, రాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

గోడ కూలి ఇద్దరు కూలీల మృతి

• మృతుల్లో ఒకరు నవాబుపేటవాసి
• పరిహారం కోసం బంధువుల నిరసన

మెహిదీపట్నం, న్యూస్‌టుడే : నిర్మాణంలో ఉన్న భవనానికి చెందిన పాత ప్రహరీ కూలి ఇద్దరు కూలీలు హైదరాబాద్‌లో చనిపోయారు. బాధిత కుటుంబాలకు నష్ట పరిహారం చెల్లించాలని బంధువులు ఆందోళనకు దిగారు. అధికార పార్టీకి చెందిన నేతలతో పాటు భాజపా, సీపీఎం నేతలు మద్దతు పలకడంతో ఉద్రిక్తత నెలకొంది. దాదాపు ఏడు గంటల పాటు మృతదేహాలు సంఘటనా స్థలంలోనే ఉన్నాయి. మెహిదీపట్నం పీవీ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నెంబరు 28 (అయోధ్యనగర్) వద్ద ఆరు అంతస్తుల భవన నిర్మాణం జరుగుతోంది. బుధవారం ఉదయం 9గంటల సమయంలో మెహిదీపట్నం భోజగుట్టకు చెందిన కృష్ణ(30), నాగేశ్(30), శివ కూలీ పనికోసం వచ్చారు. కృష్ణ స్వస్థలం మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం గురుకుంట కాగా.. నాగేశ్‌ది మహారాష్ట్రలోని షోలాపూర్ స్వస్థలం. కొన్ని సంవత్సరాల క్రితం పొట్టకూటి కోసం ఇద్దరూ నగరానికి వలస వచ్చారు. గతంలో నిర్మించిన ప్రహరీ పక్కనున్న ఇనుప రాడ్లను పక్కకు తప్పిస్తున్న క్రమంలో ఒక్కసారిగా గోడ కృష్ణ, నాగేశ్‌పై కూలిపడింది. ఈ క్రమంలో తమ పక్కనే ఉన్న శివను వారు పక్కకు నెట్టడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. భోజగుట్టకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతి చెందారన్న విషయం తెలుసుకున్న ప్రజలు పెద్ద ఎత్తున అయోధ్యనగర్ చేరుకొని అన్ని పార్టీల నేతల మద్దతుతో నిరసన వ్యక్తం చేశారు. భవన యజమాని షకీల్ ఆసిఫ్‌నగర్ ఏసీపీ కార్యాలయంలో మృతుల కుటుంబాలకు రూ.15లక్షలు ఇస్తానని హామీ ఇవ్వడంతో నాయకులు అంగీకరించారు. ఒక్కొక్కరికి రూ.6 లక్షల నష్ట పరిహారం, రూ.30 వేలు దహన సంస్కారాల కోసం ఇస్తామని కార్మికశాఖ ప్రకటించింది. ఆపద్బంధు పథకం కింద రూ.50 వేల చొప్పున అందేలా చూస్తామని తహశీల్దార్ తెలిపారు. కృష్ణకు భార్య, కొడుకు సంజీవ(6), కుమార్తె మహాలక్ష్మి(5) ఉన్నారు.



రోదిస్తున్న బంధువులు



కూలిన గోడ పక్కన మృతదేహాలు.. మృతుడు కృష్ణ (పాతచిత్రం)



ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు

★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు

★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

ప్రతిభ

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857

వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: రూ.16,400 - 49,870

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

చివరి తేదీ: *12* సెప్టెంబరు

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15* సెప్టెంబరు

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: *15* సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.tspsc.gov.in**

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.

✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.

✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.

✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.

✪ డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఛైర్ - 1.

✪ జువాలజీ - 1.

✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.

✪ మ్యాథమెటిక్స్ - 1.

✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.anu.ac.in**

బి.ఆర్.అంబేడ్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)

✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ వెబ్‌సైట్: **www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: **www.iimv.ac.in**

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):



37. I. ✔ II. ✔

Both I and II follows.


38. I. ✔ II. ✕

Only I follows.

39. I. ✕ II. ✕

Neither I nor II follows.

40.



I. ✕ II. ✔

Only II follows.

41. 8×20 men = 8×32 women

$\Rightarrow$ 5 men = 8 women

5 men + 8 women = 16 women

$M_1D_1 = M_2D_2$

$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$

$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square

$= \sqrt{1024} = 32$ cm.

∴ Length of rectangle

$= 2 \times 32 = 64$ cm.

Breadth of rectangle = 32 – 12 = 20 cm.

∴ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$

$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$

Second lowest number of different set

$= 2 \times 40 - 37 = 43$

∴ Required sum

$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420

Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630

∴ Required total fare

= Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. $(840 + 2520)$

= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph

Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph

∴ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph

∴ Average speed of car and jeep together

$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings

$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen

= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday

= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160

= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006

$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference

$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years

$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$

= Rs. 21900

∴ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$

$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$

$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$

$\Rightarrow (x - 3)(5x - 3) = 0$

$\therefore x = 3$ or $\frac{3}{5}$

II. $20y^2 - 13y + 2 = 0$

$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$

$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$

$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$

$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$

Clearly, $x > y$

57. I. $x^3 = 878 + 453 = 1331$

$\therefore x = \sqrt[3]{1331} = 11$

II. $y^2 = 82 + 39 = 121$

$\therefore y = \sqrt{121} = \pm 11$

$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$

$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$

II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$

$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$

$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$

II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$

$\Rightarrow y + 155 = 169$

$\Rightarrow y = 169 - 155 = 14$

$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$

$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$

$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$

$\Rightarrow (x + 5)(x + 6) = 0$

$\therefore x = -5$ or -6

II. $y^2 + 7y + 12 = 0$

$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$

$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$

$\Rightarrow (y + 3)(y + 4) = 0$

$\therefore y = -3$ or -4

Clearly, $x < y$

61. The pattern of the number series is :

$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$

$46 \times 2 + 6 = 98$

$98 \times 2 + 6 = 202$

$202 \times 2 + 6 = 404 + 6 =$ [410]

Send your feedback to

pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :

$210 - 1^3 = 209$

$209 + 2^2 = 213$

$213 - 3^3 = 186$

$186 + 4^2 = 202$

$202 - 5^3 = 202 - 125 =$ [77]

63. (5) The pattern of the number series is :

27 + 11 = 38

38 + 33 = 71

71 + 55 = 126

126 + 77 = 203

203 + 99 = [302]

64. (3) The pattern of the number series is :

$435 - 9 \times 9 = 354$

$354 - 9 \times 8 = 282$

$282 - 9 \times 7 = 219$

$219 - 9 \times 6 = 165$

$165 - 9 \times 5 =$ [120]

65. (3) The pattern of the number series is :

$4 + 14^2 = 4 + 196 = 200$

$200 + 13^2 = 200 + 169 = 369$

$369 + 12^2 = 369 + 144 = 513$

$513 + 11^2 = 513 + 121 = 634$

$634 + 10^2 = 634 + 100 =$ [734]

Calculations (66 – 70):

∴ 25% = 75

∴ 100% $= \frac{75}{25} \times 100 = 300$

∴ Total females = 300

Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$

Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$

Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$

Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$

Bio-technology = 75

Total males = 700 – 300 = 400

Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$

Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$

Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$

Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$

Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$

$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference

= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :

Total students = 105 + 15 + 120 + 60 = 300

Male students = 180

∴ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average

$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019

∴ Required answer = 1020

72. ? $= \frac{150 \times 150}{100} + 150$

= 225 + 150 = 375

73. ? $= \frac{300 \times 750}{1000} - 1400$

= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38

∴ Required answer = 40

75. ? $= \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$

∴ Required answer = 110

76. C.P. of wrist watch

$= \frac{100}{100 - \text{loss\%}} \times$ S.P.

= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200

∴ Required S.P. of wrist watch =

Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$

= Rs. 4000

77. Fifth number

$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.

$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$

$\Rightarrow x + 245 = 325$

$\Rightarrow x = 325 - 245 = 80$

79. $x + 4x + 5x + 60 = 360''$

$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$

∴ Required difference = $5x - x$

$= 4x = 4 \times 30 = 120''$

80. On dividing 1740 by 88,

the remainder = 68

∴ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉత్సాహంగా తీజ్ ముగింపు వేడుకలు


తీజ్ బుట్టలతో గిరిజన యువతుల ఊరేగింపు

బొల్గటుపల్లి(అచ్చంపేట పట్టణం), న్యూస్‌టుడే : గిరిజన సంప్రదాయ వేడుక తీజ్ (మొలకలు) ముగింపును మండల పరిధిలోని బొల్గటుపల్లిలో బుధవారం సాయంత్రం గిరిజనులు ఉత్సాహంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో స్థిరపడ్డ గిరిజన కుటుంబాలు వేడుకల సందర్భంగా గ్రామానికి చేరుకొన్నారు. తొమ్మిది రోజుల పాటు గిరిజన యువతులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంచపై బుట్టల్లో మొలకను పెంచారు. వాటికి ప్రతిరోజు నిష్ఠతో నీళ్ల పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ముగింపు సందర్భంగా తీజ్ బుట్లకు, గిరిజనుల ఆరాధ్య దైవాలు సేవాలాల్ మహరాజ్, దండి మేరమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా తయారుచేసిన వంటకాలను నైవేద్యంగా సమర్పించారు. తీజ్ బుట్లను యువతల తలపై ఉంచుకొని వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సంప్రదాయ నృత్యాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో నేతలు బిచ్యానాయక్, శంకర్, రాములు, లక్ష్మణ్, సీతారాం, లాల్‌సింగ్, సేవ్యా, రెడ్యా తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న గిరిజన పెద్దలు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు.., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమ ఘుమలు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలక్‌పకోడీ కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఎ మినిట్ 'క్యాబేజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళా మజాకా: (రావులపాలెం అతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఖతర్నాక్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాటైం...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 ఆనందో బ్రహ్మ రిపీట్

01:15 డీజే రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 పోవే..పోరా

09:00 పటాస్

09:30 మైకేల్ మదన్ కామరాజు

09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్

10:00 ఆనందో బ్రహ్మ

10:15 డీజే

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
- ★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
- ★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
- ★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
- ★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
- ★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
- ★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దోపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: వంశానికొక్కడు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు – పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ – హిందు క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – పాలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – ఆహతీర్ తుకా హష్య & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగల బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ – ఎగ్ పకోడి, సా.5.15: స్నాక్స్ – టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్ధనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: కడుపులో సునామీ... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్ధయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం,07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: కడుపులో సునామీ... 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 0, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మాచిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మీ నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జైకృష్ణ ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, **సాయంత్రం:** 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్ .

జెమిని — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పందెంకోడి, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

జొన్న సాగులో మెలకువలు



జొన్నను ఖరీఫ్ పంటగా ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో విత్తుకోవచ్చని మండల వ్యవసాయ విస్తరణాధికారిణి హారిక తెలిపారు. నల్ల రేగడి, తేలికైన ఎర్ర నేలలు అనుకూలంగా ఉంటాయన్నారు.

రకాలు: సి.ఎస్.హెచ్-5, 6, 9, 13, పి.ఎస్.హెచ్-1, ఎ.ఎస్.హెచ్-1, పి.ఎస్.వి-1, సి.ఎస్.వి-15, నంద్యాల తెల్లజొన్న 3, ఎన్.జె -2169, ఎ.జె-140 తీపిజొన్న రకాలు విత్తవచ్చు. 105 నుంచి 115 రోజుల్లో పంట చేతికి వస్తుంది. ఎకరాకు 15-20 కింటాళ్ల దిగుబడి వస్తుంది. సి.ఎస్.హెచ్ 5, 6, 9, 13 రకాల్లో కంకి కండె ఆకారంలో ఉండి బూజు తెగులు తట్టుకొంటాయి. అంతర పంటలను వేసుకోవచ్చు. ఎత్తు ఎక్కువగా పెరుగుతుంది. చొప్ప ఎక్కువగా వస్తుంది. కాండం తొలుచు పురుగును కొంత వరకు నివారిస్తుంది. గింజ తెల్లగా ఉంటుంది.

విత్తనం: ఎకరాకు 4 కిలోలు సరిపోతుంది.

విత్తనశుద్ధి : కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్ లేదా కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేయాలి.

విత్తే ఎడం : వరుసల మధ్య 45 సెం.మీ, వరుసలో మొక్కల మధ్య 12-15 సెం.మీ. దూరంలో విత్తాలి.

ఎరువులు: పశువుల ఎరువు ఎకరాకు 4 టన్నులు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 12 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరాన్ని విత్తేటప్పుడు, పంట మోకాలు ఎత్తు పెరిగినప్పుడు.. 12 కిలోల నత్రజనిని పైపాటుగా వేయాలి.


నీటి యాజమాన్యం : తేలిక నేలల్లో వారానికి ఒకసారి, నల్లరేగడి భూముల్లో 15 రోజులకొకసారి తడి ఇవ్వాలి. పంట పూత, గింజ పాలు పోసుకునే సమయంలో నీరు తప్పకపెట్టాలి.

అంతర పంటలు : జొన్న, కంది లను 2:1 నిష్పత్తిలో వేసుకోవచ్చు.

అంతరకృషి : విత్తిన 30 రోజులకు గుంటక లేదా దంతితో అంతరకృషి చేయడం వల్ల పొలంలో తేమ నిలిచి మొక్కలు బాగా పెరుగుతాయి. విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసేయాలి. విత్తిన తదుపరి కలుపు నివారణకు.. ఎకరాకు కిలో పెండిమిథాలిన్ 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 3 రోజుల్లోపు పిచికారి చేయాలి. విత్తిన 15-20 రోజుల వ్యవధిలో 2, 4-డి ఎకరాకు 800 గ్రా., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

కనకాంబరానికి పురుగుల బెడద



కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందు వల్ల ఆకులు ముడుచుకుని ఊదారంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంధ్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేప పిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.

పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్టుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసంపీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంధ్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంధ్రానికి నులి పురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రా. కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

సామాజిక ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ!



మక్తల్ సామాజిక ఆరోగ్య కేంద్రం

- టీజీవీవీపీ పరిధిలోకి తెచ్చేందుకు నిర్ణయం
- నాలుగు జిల్లాల్లో ఆరు సీహెచ్‌సీల మార్పునకు అవకాశం
- నిపుణుల కొరత తీరడంతోపాటు వైద్యసేవల మెరుగుదల

న్యూస్‌టుడే, వీరన్నపేట (మహబూబ్‌నగర్)

నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ఒక స్టాఫ్ నర్సు ఉన్నారు. ఇక్కడ స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, మత్తు మందు వైద్యులు అసలు లేరు. ప్రతిరోజు 100 నుంచి 150 మంది రోగులు ప్రతిరోజు ఆస్పత్రికి వస్తారు. సరిపడా వైద్యులు, సిబ్బంది లేక నామమాత్రంగా సేవలు అందుతున్న పరిస్థితి ఉంది.

● మహబూబ్‌నగర్ జిల్లా కోస్గి మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు మాత్రమే ఉన్నారు. ఇక్కడ సైతం స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, మత్తు మందు వైద్యులు అసలు లేరు. 140 నుంచి 200 మంది వరకు ప్రతి రోజు రోగులు ఆస్పత్రికి వస్తారు. ఇక్కడా సరిపడా వైద్యులు.. సిబ్బంది లేక ఇబ్బందులు వస్తున్నాయి.

● వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండల కేంద్రంలో సివిల్ సర్జన్, డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆస్పత్రిలో మత్తుమందు వైద్యుడు, స్త్రీ వైద్య నిపుణురాలు అసలు లేరు. కేవలం ఒక చిన్నపిల్లల వైద్య నిపుణులు మాత్రమే ఉన్నారు. దంత వైద్యులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు ఇద్దరు పూర్తిస్థాయి వైద్యులు కాగా ముగ్గురు ఒప్పంద వైద్యులు ఉన్నారు.

సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వసతులు.. వైద్యసేవలు మెరుగు పడనున్నాయి.. ఇప్పటి వరకు ప్రజారోగ్య సంచాలకుల పరిధిలో ఉన్న వీటిని తెలంగాణ వైద్యావిధాన పరిషత్తు పరిధిలోకి తీసుకు వస్తున్నారు... మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ఆరు ఆస్పత్రులు ఉన్నాయి.. ప్రస్తుతం ఉన్న మౌలిక వసతులు.. భవనాలతోపాటు ఉన్నదున్నట్లుగా వైద్య విధాన పరిషత్తు పరిధిలోకి బదలాయించడానికి వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.. దీంతోపాటు వీటిలో నిపుణులతోపాటు మరింత సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు..

● **వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో.. :** ప్రజా ఆరోగ్య శాఖ సంచాలకుల పరిధిలో మహబూబ్‌నగర్ జిల్లాలో మక్తల్, కోయిలకొండ, కోస్గి, నాగర్‌కర్నూల్ జిల్లాలో అచ్చంపేట, అమ్రాబాద్, వనపర్తి జిల్లాలో ఆత్మకూర్ సీహెచ్‌సీలు ఉన్నాయి. తెలంగాణ వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో ఆరు సివిల్ ఆస్పత్రులు నడుస్తున్నాయి. ప్రస్తుతం వీటిని అనుసంధానం చేస్తే పన్నెండు ఆస్పత్రులు అవుతాయి. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలో నిర్వహిస్తున్న సివిల్ ఆస్పత్రుల్లో నిపుణుల కొరత చాలా ఉంది. టీజీవీవీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్ ఆస్పత్రుల్లో మాత్రం పరిస్థితి కొంతమేర బాగానే ఉన్నప్పటికీ దూరప్రాంత ఆస్పత్రుల్లో నిపుణులు లేని పరిస్థితి ఉంది. అయితే ప్రస్తుతం ఇవన్నీ కూడా ఒకే అధికారి పరిధిలోకి రావడం వల్ల పర్యవేక్షణ పెరగడంతో నిర్వహణలో కూడా మార్పులు రానున్నాయి.

● **సేవలు మెరుగుపడతాయి :** అమ్మఒడి కార్యక్రమం ప్రారంభించిన తరవాత సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాలు బాగా పెరిగాయి. ఇక్కడ సాధారణ కాన్పులు తప్ప కొంత సీరియస్‌గా ఉన్న కేసులు, సిజేరియన్ చేయాల్సిన కేసులు వస్తే మాత్రం జిల్లా, జనరల్ ఆస్పత్రులకు రెఫర్ చేస్తున్నారు. ఫలితంగా ఇక్కడ భారం అధికంగా పడుతుంది. మక్తల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 150 కాన్పులు చేశారు. ఇక్కడ మత్తుమందు వైద్యులు లేకపోతే ఇతర ఆస్పత్రి నుంచి తీసుకువచ్చి కాన్పులు చేస్తున్నారు. ఇతర సామాజిక కేంద్రాలకు ఇలాంటి అవకాశాలు లేవు. ఒకే గొడుగు కిందకు తీసుకువస్తే ప్రతి సామాజిక ఆరోగ్య కేంద్రంలో కూడా స్త్రీ వైద్య నిపుణులు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, మత్తు మందు వైద్య నిపుణులు తప్పనిసరిగా ఉంటారు. ఫలితంగా కాన్పుల సంఖ్య పెరగడంతోపాటు జిల్లా, జనరల్ ఆస్పత్రులపై భారం తగ్గేందుకు అవకాశం ఉంది. దీంతోపాటు ఇతర వైద్య సేవలు సైతం మెరుగుపడుతాయి.



● **ఉత్తర్వులు రావాల్సి ఉంది :** వైద్య, ఆరోగ్యశాఖ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాలను టీజీవీవీపీ పరిధిలోకి మార్చాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. దీనిపై అధికారుల నుంచి ఉత్తర్వులు రావాల్సి ఉంది. ఇప్పటికే సీహెచ్‌సీలలో రోగుల సంఖ్య పెరిగింది. మెరుగైన సేవలను వైద్యులు, సిబ్బంది అందిస్తున్నారు. ప్రస్తుతం టీజీవీవీపీ పరిధిలోకి మార్చి నిపుణులు ఇవ్వడంతోపాటు సిబ్బందిని పెంచితే సేవలు మరింత మెరుగుపడతాయి.

- డా.మీనాక్షి, టీజీవీవీపీ సమన్వయకర్త



తపాలా కార్యాలయం ఎదుట ధర్నాలో గ్రామీణ తపాలా ఉద్యోగులు

సమస్యలు తీర్చాలని గ్రామీణ తపాలా ఉద్యోగుల ధర్నా

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : గ్రామీణ తపాలా ఉద్యోగులు తమ సమస్యలు తీర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం మహబూబ్‌నగర్‌లో ధర్నా చేపట్టారు. దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు. పలువురు సంఘం నాయకులు మాట్లాడుతూ జీడీఎస్‌ల 7వ వేతన సవరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనిని కల్పించాలని, పని ఒత్తిడిని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను పరిష్కరించేంతవరకు దశల వారీ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మెట్టుగడ్డలోని తపాలా కార్యాలయం ఎదుట కూడా నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, చంద్రకాంత్, రాజేందర్‌రెడ్డి, రాజు, వెంకటేశ్, మొగులయ్య, రవీందర్‌రెడ్డి, కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ పరీక్షకు పేర్లు నమోదు చేసుకోండి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : విజ్ఞానశాస్త్రంపై మక్కువ, అవగాహన పెంపొందించేందుకు ఐఐటీ కాన్పూర్ ఆచార్యులు వర్మ ఆధ్వర్యంలో జాతీయ అన్వేషిక ఎక్స్‌పర్‌మెంటల్ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిల్లలమర్రి సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతితో ఈ నెల 19న సర్వశిక్ష అభియాన్ సమావేశ మందిరంలో పరీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రయోగ నైపుణ్యాలకు సంబంధించిన దృశ్య ప్రదర్శన ఉంటుందని, ఆ తరవాత నిర్వహించే పరీక్షలో విద్యార్థులు సొంతంగా సమాధానాలు రాయాల్సి ఉంటుందని అన్నారు. పరీక్ష రాసేందుకు అర్హత కలిగిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు 9490140477కు సంప్రదించి గురువారం సాయంత్రంలోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

మీజిల్స్, రుబెల్లా టీకా తప్పనిసరి

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : జిల్లాలోని తొమ్మిది నెలల నుంచి పదిహేను సంవత్సరాలలోపు వయసు కలిగిన బాలబాలికలకు మీజిల్స్ రుబెల్లా టీకాను తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ కోరారు. బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు మైదానం నుంచి మీజిల్స్ రుబెల్లాపై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. అనంతరం రుబెల్లాపై ప్రచారం కల్పించే బెలూన్‌ను గాలిలోకి వదిలారు. జిల్లాలో 4,14,721 మంది బాల, బాలికలను టీకాలు వేసేందుకు గుర్తించడం జరిగిందన్నారు. గురువారం నుంచి ప్రారంభమయ్యే కార్యక్రమానికి వైద్య, ఆరోగ్యశాఖ అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. వ్యాక్సిన్‌ను క్షేత్రస్థాయిలో పంపించడం జరిగిందని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తిరిగి పిల్లలందరికి టీకాలు వేస్తారని అన్నారు. టీకాపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఎలాంటి అపోహలు అవసరం లేదని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా.హరిశ్చంద్రారెడ్డి, అదనపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.రజిని, ప్రోగ్రాం అధికారులు డా.శశికాంత్, రఫీక్, మాస్‌మీడియా అధికారి వేణుగోపాల్, రవిశంకర్, శ్రీను, నాగరాజు, రెడ్‌క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నటరాజ్ పాల్గొన్నారు.

అంతర్జాలంలో ఉపాధ్యాయుల మెరిట్ జాబితా

పాలమూరు : ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పని చేయడానికి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించామని, వారి మెరిట్ జాబితాను అంతర్జాలంలో ఉంచినట్లు జిల్లా గిరిజన సంక్షేమాధికారి సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నవాబుపేట మండలంలోని ఈ ఆశ్రమ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులకు ప్రకటనను విడుదల చేసి అర్హత గల వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నట్లు వివరించారు. మెరిట్ జాబితాను తయారు చేసి అంతర్జాలంలో ఉంచినట్లు తెలిపారు. జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా ఈ నెల 19లోగా తమకు నేరుగా గాని, అంతర్జాలం ద్వారా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. వివరాల కోసం అభ్యర్థులు అంతర్జాలంలో www.dtdombnr.webnode.com సంప్రదించాలన్నారు. గడువు పూర్తి అయిన తరువాత వచ్చే అభ్యంతరాలను తాము స్వీకరించబోమని చెప్పారు.

దాశరథి సామాజిక దృక్పథంపై విస్తృత అవగాహన

వీరన్నపేట (మహబూబ్‌నగర్), న్యూస్‌టుడే : కవి దాశరథి కృష్ణమాచార్యుల సామాజిక దృక్పథాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని పలువురు వక్తలు పేర్కొన్నారు. బుధవారం జనవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, కవి జలజం సత్యనారాయణ, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, తెరాస నాయకుడు బెక్కం జనార్దన్, తెలంగాణ రాష్ట్ర సాహితీ నిర్వాహకులు వల్లభాపురం జనార్ధన్, ప్రైవేట్ పాఠశాలల సంఘం నాయకులు లక్ష్మణ్‌గౌడ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్ తదితరులు విలేకరులతో మాట్లాడారు. పీడిత ప్రజల కోసం ఎన్నో నిర్బంధాలను దాశరథి ఎదుర్కొన్నారని చెప్పారు. ఆయన ఆశయాలను, కవితలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గురువారం మహబూబ్‌నగర్ టౌన్ హాల్‌లో 'దాశరథి సామాజిక దృక్పథం'పై సదస్సుతోపాటు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దీనికి ఆత్మీయ అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ రాష్ట్ర కన్వీనర్ డా.ఎన్.గోపి, సాహిత్య అకాడమీ ఛైర్మన్ డా.నందిని సిధారెడ్డి, బీసీ కమిషన్ సభ్యులు డా.జూలూరి గౌరీశంకర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు కార్యక్రమం సాగుతుందని చెప్పారు. కవి సమ్మేళనంలో పాల్గొనే వారు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు టౌన్ హాల్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి : కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడిని ఇచ్చే మేలురకమైన పంటలు, వంగడాలపై రైతులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రొనాల్డ్‌రోస్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (ఆత్మ) అధికారులు, ఎన్‌జీవోలతో సమావేశం నిర్వహించారు. చిన్న సన్నకారు రైతులకు నీటి లభ్యత తక్కువగా ఉన్న తెల్లరేగడి భూములు, నల్లరేగడి భూములు, సారవంతమైన భూములలో ఏఏ రకాల పంటలు వేస్తే సత్ఫలితాలు సాధించవచ్చు అనే అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వర్మీ కంపోస్టు, ఇంటిగ్రేటెడ్ ఫామింగ్ సిస్టం, అగ్రోచెస్‌తోపాటు జిల్లాలో వ్యవసాయ దాని అనుబంధ శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, విజ్ఞాన యాత్రలపై ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సమగ్ర వ్యవసాయం, కిన్నోవా సాగు, చిరుధాన్యాలు, కందిలో కొత్త రకం బీఎస్ఎన్ఆర్, హైడ్రోఫోనిక్, గడ్డి పెంపకం, ఉద్యాన శాఖలకు సంబంధించి ముఖ్యంగా కూరగాయలు, పండ్ల తోటలపై శిక్షణలు ఇవ్వాలన్నారు. గతేడాది ఎన్‌జీవోల ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలు, ఈ ఏడాది చేపట్టేందుకు రూపొందించిన ప్రణాళికలపై సమీక్షించారు. సమావేశంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ జిల్లా పథక సంచాలకుడు హుక్యానాయక్, శ్రీధర్‌రెడ్డి, చైతన్య గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధి సామేల్, జనతా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రతినిధి జహంగీర్‌పాషా, మహబూబ్‌నగర్ హెల్ప్ అశోక్, మాసన్న మెమోరియల్ ఫౌండేషన్ సుదర్శన్, వినూత్న ఆర్గనైజేషన్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతులపై వడ్డీభారం మోపొద్దు

మహబూబ్‌నగర్ అర్బన్, న్యూస్‌టుడే : వడ్డీలేని రుణాలకు కూడా కొందరు బ్యాంకర్లు వడ్డీ వేస్తూ తమపై భారం మోపుతున్నారని కొందరు రైతులు వ్యవసాయ శాఖ ఏవోల వద్ద వాపోతున్నారని.. ఈ విషయంపై బ్యాంకర్లు దృష్టి సారించి రైతులపై వడ్డీ భారం మోపొద్దని జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత అన్నారు. బుధవారం కలెక్టరేట్ రెవెన్యూ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ డీడీ విజయ్‌కుమార్, లీడ్‌బ్యాంకు మేనేజరు ప్రభాకర్‌శెట్టితో కలిసి బ్యాంకర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వడ్డీలేని రుణాలపై వడ్డీ వేస్తున్నారని, ఏడాది దాటితే పంటల బీమాకు అధికంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు. వీటిపై తగు చర్యలు చేపట్టాలని ఎల్‌డీఎంను కోరారు. ఎస్సీ, ఎస్టీ రైతుల వివరాలు సీజీజీ (సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్) వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ ఆదేశాల మేరకు బ్యాంకర్లు వారం రోజుల్లోగా ఆయా బ్యాంకుల బ్రాంచీల వారీగా 2014-17 వరకు రుణమాఫీ పొందిన ఎస్సీ, ఎస్టీ రైతుల సమగ్ర వివరాలు అందించాలన్నారు. పంటల బీమా పథకం కేటగిరీల వారీగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ ఇతర రైతుల వివరాలు అందించాలన్నారు. ఎస్సీ అభివృద్ధి శాఖ డీడీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ 2014 నుంచి ఇప్పటి వరకు బ్యాంకుల ద్వారా మంజూరు చేసిన యూనిట్లు, వాటి ప్రస్తుత వివరాలు అందించాలన్నారు. ఈ సమావేశంలో బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులు రాంపాల్, కన్సల్టెంట్ రఘురాములు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయశాఖ అధికారి సుచరిత, చిత్రంలో ఎల్‌డీఎం ప్రభాకర్‌శెట్టి, ఎస్సీ సంక్షేమ శాఖ డీడీ విజయ్‌కుమార్

గిరిజనులందరికీ ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి



అమ్రాబాద్‌లో తహశీల్దార్‌కు జీవో నఖలు అందజేస్తున్న నేతలు

అమ్రాబాద్, న్యూస్‌టుడే : ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులందరికీ ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్ డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో జీవించే చెంచు, ఎరుకల, లంబాడి తెగలకు చెందిన గిరిజనులందరికీ ఏజెన్సీ ధ్రువీకరణపత్రాలివ్వాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు నఖలును బుధవారం అమ్రాబాద్ తహశీల్దార్ కృష్ణయ్యకు అందించిన సందర్భంగా మాట్లాడారు. ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు లేక గిరిజనులు విద్యా, ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు ప్రభుత్వం కల్పించిన హక్కులను ఖచ్చితంగా అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, జయరాంనాయక్, కృష్ణ, మోతీలాల్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా కల్మేశ్వర్ సింగెనవార్

మహబూబ్‌నగర్ (నేరవిభాగం), న్యూస్‌టుడే : మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌ఛార్జి ఎస్పీగా నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్‌సింగెనవార్‌ను నియమిస్తూ రాష్ట్ర డీజీపీ అనురాగ్‌శర్మ ఉత్తర్వులు ఇచ్చారు. ఈ నెల 18 నుంచి ఎస్పీ రెమారాజేశ్వరి సెలవుపై వెళ్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలను నిర్వర్తించాలని నాగర్‌కర్నూల్ ఎస్పీ కల్మేశ్వర్ సింగెనవార్‌కు ఆదేశాలు జారీ చేశారు.

విద్యార్థి ఉద్యమాలను అణచివేయడం తగదు

అచ్చంపేట : సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ప్రజాస్వామ్య పద్ధతిలో చేపడుతున్న ఉద్యమాలను అణచి వేయడం తగదని తెలంగాణ విద్యార్థి వేదిక జిల్లా అధ్యక్షుడు కిషోర్ అన్నారు. విద్యార్థుల త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న విషయాన్ని గుర్తించాలని తెలిపారు. ప్రభుత్వం నిరంకుశ విధానాలను విడనాడాలన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పోరాటం

కల్వకుర్తి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిజాం కాలం నుంచి ఇప్పటి వరకు ఎస్‌టీయూ పోరాటం కొనసాగిస్తోందని ఆ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు ఎం.పర్వత్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మార్చాల ఉన్నత పాఠశాలలో ఎస్‌టీయూటీఎస్ కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పర్వత్‌రెడ్డి మాట్లాడుతూ నాగర్‌కర్నూల్‌లో ఈ నెల 27న నిర్వహించనున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలకోరారు. నాయకులు వివేకానందస్వామి, వెంకటేశం పాల్గొన్నారు.

మట్టి ప్రతిమలే మంగళకరం

నేషనల్ గ్రీన్‌కోర్ పథకం రాష్ట్ర అధికారిణి సౌమ్య



మట్టి విగ్రహాల తయారీలో ప్రతిభ చూపిన విద్యార్థికి ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న డీఈవో వేణుగోపాల్, ఎన్‌జీసీ రాష్ట్ర అధికారిణి సౌమ్య

గద్వాల న్యూటౌన్, న్యూస్‌టుడే : మట్టితో చేసిన వినాయక ప్రతిమలనే ప్రతి ఒక్కరు వాడాలని నేషనల్ గ్రీన్‌కోర్(ఎన్‌జీసీ) పథకం రాష్ట్ర అధికారిణి సౌమ్య అన్నారు. బుధవారం జిల్లాకేంద్రంలోని బాలభవన్‌లో ఎన్‌జీసీ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల తయారీపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. 13 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని మట్టి వినాయకులను తయారు చేయడం అభినందనీయమన్నారు. మట్టి గణపతులనే పూజించాలని, జలాశయాలు కలుషితం కాకుండా కాపాడుకుందామని కోరారు. విగ్రహాల తయారీకి సహజ సిద్ధమైన రంగులు, విరివిగా లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించాలని కోరారు. మట్టి విగ్రహాలను మంచినీరు నిల్వ ఉండే బంకమట్టి ఉండే చెరువుల్లో నిమజ్జనం చేయాలని, ఊట చెరువుల్లో, ఊట బావుల్లో వేయొద్దని సూచించారు. రసాయనాలను ఉపయోగించి తయారు చేసిన వినాయకులను వాడితే చెరువులు, కుంటల్లో నీరు కలుషితమై జలచరాలు చనిపోతాయని తెలిపారు. ప్రకృతిని రక్షిస్తేనే మనం సురక్షితంగా ఉంటామన్న విషయాన్ని గమనించాలని సూచించారు. డీఈవో వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహతో మెలగటం బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు మట్టి విగ్రహాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం మట్టి వినాయకుల తయారీలో మొదటి బహుమతి సిద్ధార్థ, నిరుపమ్‌తేజ, ద్వితీయ బహుమతి శివకుమార్, సురేష్, తృతీయ బహుమతి శేఖర్, హరిలకు దక్కాయి, వీరికి డీఈవో, ఎన్‌జీసీ పథకం రాష్ట్ర అధికారిణహ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌జీసీ జిల్లా సమన్వయకర్త నాగమద్దిలేటి, డీఎస్‌వో భాస్కర్ పాపన్న, గ్రీన్ టీచర్ ప్రకాష్, నోడల్ అధికారి విష్ణు, ఎంఈవో ప్రతాప్‌రెడ్డి, సెక్టోరియల్ అధికారి రామకృష్ణ, ప్రవీణ్‌కుమార్, రామిరెడ్డి, జగదీష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అందని అభివృద్ధి పథకాలు

లింగాల, న్యూస్‌టుడే : తెలంగాణ ఏర్పాటైనా నేటికీ ఉమ్మడి రాష్ట్ర పరిస్థితులు ఉన్నాయని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొట్క రాజు, సామాజిక కార్యకర్త బాలాజీ అన్నారు. రాష్ట్రంలో రాజకీయ నేతలు మాత్రమే ప్రయోజనం పొందుతున్నారే తప్పా పేదలు అభివృద్ధి చెందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక మార్కెట్‌యార్డులో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు సీఎం కేసీఆర్ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఇంటికో ఉద్యోగం కలగానే మిగిలిందన్నారు. ఈనెల 20న తెలంగాణ సామాజిక సంఘాల ఐక్యవేదిక జిల్లా సదస్సు నాగర్‌కర్నూల్‌లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సదస్సుకు ప్రజా గాయకులు గద్దర్, విమలక్క, రాష్ట్ర సీపీఎం కార్యదర్శి తమినేని వీరభద్రం తదితరులు హాజరవుతారన్నారు. అనంతరం సదస్సుకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు శ్రీరాములు, రాముడు, లక్ష్మణ్, శంకర్, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం : మాల మహానాడు

అచ్చంపేట, న్యూస్‌టుడే : ప్రజల హక్కులను తెరాస ప్రభుత్వం కాలరాస్తోందని మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం అన్నారు. తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీఎన్‌జీవోస్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 20న నాగర్‌కర్నూల్‌లో ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లాసదస్సు గోడపత్రికను ఆవిష్కరించారు. రాష్ట్రంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామిక పద్ధతిలో నిరసనలు తెలిపే అవకాశం కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వం నిరంకుశ విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దళితులు, మైనార్టీలపై దాడులను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న తప్పుడు విధానాలపై ఐక్య ఉద్యమాలు చేపడతామని తెలిపారు. హామీల అమలుపై పాలకులు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్, వివిధ ప్రజాసంఘాల నాయకులు ఎంఎం గౌడ్, నిరంజన్, నరేందర్, పార్వతమ్మ, తిరుపతమ్మ, నిర్మల, అంబిక, పద్మ, భారతి, నానివర్మ, పెంటయ్య, శివప్రచండ, మల్లయ్య, ఆంజనేయులు, వీరన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తెలంగాణ దిశగా పోరాడాలి

ఉప్పునుంతల, న్యూస్‌టుడే : కోటి ఆశలు, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కలగా మారిందని.. సామాజిక తెలంగాణ దిశగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చింతల నాగరాజు అన్నారు. తెలంగాణ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 20న నాగర్‌కర్నూల్ లహరి గార్డెన్స్‌లో నిర్వహించే జిల్లా సదస్సు గోడపత్రికను ఆయన బుధవారం ఆవిష్కరించారు. ప్రజలు, సామాజిక సంఘాల నేతలు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నేతలు పానుగంటి శ్రీరాములు, కలమండల లక్ష్మయ్య, రవి, సాయిలు, బాలస్వామి, మశయ్య, బి.వెంకటయ్య పాల్గొన్నారు.

వర్గీకరణతోనే మాదిగలకు భవిష్యత్తు



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మస్తాన్ మాదిగ

అచ్చంపేట, న్యూస్‌టుడే : ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు భవిష్యత్తు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌ఛార్జి మస్తాన్ మాదిగ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉమ్మడి రిజర్వేషన్లతో మాదిగ ఉప కులాలకు తీరని అన్యాయం జరుగుతోందని.. ఉద్యోగ, ఉపాధిరంగాల్లో పూర్తిగా వెనుకబడిపోతున్నారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన అన్ని ఉప కులాలకు న్యాయం జరుగుతోందని.. వర్గీకరణను కొందరు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. భాజపా ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ చేస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 18న నాగర్‌కర్నూల్‌లోని సాయి గార్డెన్స్‌లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు మాచారం విష్ణు, జిల్లా ఇన్‌ఛార్జి సౌట కాశీం, నాయకులు లక్ష్మేశ్వర్, రాజేశ్, అరవింద్, అజయ్, బాబు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.